

## పథకాల నిర్మాణం వేగవంతం చేయాలి

వానాకాలం2026 నాటికి పూర్తిగావించాలి


విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

16లో

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 13, ఏప్రిల్ 2026 16 పేజీలు





- నిర్మించిన తొట్లల్లో నీళ్లు ఉంటే ఒట్టు..
- ఉపాధి హామీ పథకంలో కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రజాధనం వృథా
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 33.02 లక్షల మూగ జీవాలు

# మూగ రోదన

# పశు సంపదకు ఆపద

లక్ష్యం చేరని నీటితోట్లు..

దాహంతో అలమటిస్తున్న పశువులు..

2లో

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పశువుల దాహార్తిని తీర్చేందుకు ఉపాధి హామీ పథకం కింద భారీగా నిర్మించిన నీటి తొట్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారి మూగ జీవుల రోదనగా మారాయి. గ్రామాల పరిసరాల్లో, చెరువుల దగ్గర, పశువుల మేత ప్రాంతాల్లో నిర్మించిన ఈ తొట్లు నీటి లేమితో ఖాళీగా ఉండటం వల్ల పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నాయి. వేసవి తీవ్రత రోజు రోజుకూ పెరుగు తున్న తరుణంలో నీటి అవసరం మరింతగా పెరిగింది. అయితే పశువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు మాత్రం ఎక్కడా ప్రయోజనం చేకూర్చలేకపోతున్నాయి.



## వైద్యశాఖలో వసూళ్ల సునామీ..

యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖను కుదిపేస్తున్న భారీ వసూళ్ల కుంభకోణం వెలుగులోకి వస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేగింది. ప్రభుత్వంలో శాశ్వత ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఔట్సోర్సింగ్ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని సాగిన ఈ మోసం కోట్ల రూపాయల స్థాయికి చేరినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వసూలు రాజా గా పేరుగాంచిన ముఠా నాయకులు, అతని అనుచరులు కలిసి అమాయక సిబ్బందిని మోసం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.


యాదాద్రిలో కోట్ల దందా బట్టబయలు! ఉద్యోగాల పేరుతో ఊచకోత..

వసూలు రాజా ముఠా దందా వెలుగులోకి! ఔట్సోర్సింగ్ సిబ్బందిపై మోసం..

ఒక్కొక్కరి నుంచి 2 లక్షల వసూళ్లు! అసలు సూత్రధారి ఎవరు?

2లో

## ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా



- సూర్యాపేట జిల్లాలో 70.11 శాతం
- యాదాద్రి భువనగిరిలో 72.99 శాతం
- నల్లగొండ జిల్లాలో 73.69 శాతం ఉత్తీర్ణత
- వృత్తి విద్య ఫలితాల్లో బాలికల ముందంజ
- మే 13 నుండి అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్షలు.. నేటి నుండి పరీక్ష ఫీజుల స్వీకరణ ప్రారంభం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలు ఆదివారం ప్రభుత్వం ప్రకటించింది. ఫలితాల్లో బాలికల హవా తిరిగి కొనసాగింది. ప్రతి సంవత్సరం ఫలితాల్లో బాలికలు అధిక శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న సంగతి తెలిసిందే. విద్యా సంవత్సరం కూడా తమదే పైచేయి అనిపించారు. ఫిబ్రవరి రెండు నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు థియరీ పరీక్షలు నిర్వహించి

2లో

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే హవా

**నల్లగొండ జిల్లాలో 73.69 శాతం ఉత్తీర్ణత**

**సూర్యాపేట జిల్లాలో 70.11 శాతం ఉత్తీర్ణత**

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 72.99 శాతం ఉత్తీర్ణత**

**వృత్తి విద్య ఫలితాల్లో సైతం బాలికల ముందంజ**

**మే 13 నుండి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు**

**నేటి నుండి పరీక్ష ఫీజుల స్వీకరణ ప్రారంభం**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష ఫలితాలు ఆదివారం ప్రభుత్వం ప్రకటించింది. ఫలితాల్లో బాలికల హవా తిరిగి కొనసాగింది. ప్రతి సంవత్సరం ఫలితాల్లో బాలికలు అధిక శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న సంగతి తెలిసిందే. విద్యా సంవత్సరం కూడా తమదే పైచేయి అనిపించారు. ఫిబ్రవరి రెండు నుంచి 21 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు థియరీ పరీక్షలు నిర్వహించి వెంటనే జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభించి అనుకున్న సమయంలో ఫలితాలను విడుదల చేశారు. ఒకవైపు పరీక్షలు జరుగుతుండగానే మరోవైపు జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించారు. అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మే 13 నుంచి ప్రారంభిస్తున్నట్లు బోర్డు అధికారులు షెడ్యూల్ ప్రకటించారు. మే 22న ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేలా పేర్కొన్నారు. అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించి ఏప్రిల్ 13 నుంచి 20 వరకు ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. ఇంప్రూమెంట్ తో పాటు పలు సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులు సైతం ఫీజు చెల్లించుకునేందుకు ఈనెల 20 తుది గడువుగా ప్రకటించారు. ఈ విద్యా సంవత్సరం సూర్యాపేట జిల్లాలో జనరల్ ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 6,023 మంది పరీక్షలు రాయగా 4223 మంది ఉత్తీర్ణులై 70. 11 శాతం ఉత్తీర్ణత సాధించారు. 2,699 మంది బాలురు పరీక్షలు రాయగా 1618 మంది ఉత్తీనులై 59.95 ఫలితాలు సాధించారు. బాలికలు 3324 మంది పరీక్షలు రాయగా 2,605 మంది ఉత్తీర్ణులై 78.37 శాతం ఉత్తీర్ణత సాధించారు. నల్లగొండ జిల్లాలో ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 11,030 మంది పరీక్షలు రాయగా 8128 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 73.69 శాతం ఫలితాలను సాధించారు. 5,043 మంది బాలురు పరీక్షలు రాయగా 3,344మంది ఉత్తీర్ణులై 66.31 శాతం ఫలితాలు సాధించారు. బాలికలు 5987 మంది పరీక్షలు రాయగా 4,784 మంది ఉత్తీనులై 79.91 శాతం ఫలితాలను సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ద్వితీయ సంవత్సరం జనరల్ రెగ్యులర్ విద్యార్థులు 4457 మంది పరీక్షలు రాయగా 3,523 మంది ఉత్తీర్ణులై 72.99 శాతం ఫలితాలను సాధించారు. 2,119 మంది బాలురు పరీక్షలు రాయగా 1395 మంది ఉత్తీర్ణులై 65.38 శాతం ఫలితాలను సాధించారు. బాలికలు 2,338 మంది పరీక్షలు రాయగా 1858 మంది ఉత్తీనులై 79.47 శాతం ఫలితాలు సాధించారు. వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి ద్వితీయ సంవత్సరం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులు 1020 మంది బాలురు పరీక్షలు రాయగా 569 మంది ఉత్తీనులై 55.78 శాతం ఫలితాలు సాధించారు. బాలికలు 885 మంది పరీక్షలు రాయగా 725 మంది ఉత్తీనులై 81.92 శాతం ఫలితాలు సాధించారు. మొత్తం 1905 మంది పరీక్షలు రాయగా 1294 మంది ఉత్తీనులై 67.93 శాతం ఫలితాలు సాధించారు. సూర్యాపేట జిల్లాలో ద్వితీయ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల పరీక్షలు రాసిన 889 మంది బాలురకు 525 మంది పాసై 59.06 ఫలితాలు సాధించారు. బాలికలు 556 మంది పరీక్షలు రాయగా 426 మంది ఉత్తీర్ణులై 76.62 శాతం ఫలితాలు సాధించారు. మొత్తంగా 1445 మంది పరీక్షలు రాయగా 951 మంది ఉత్తీనులై 65.81 శాతం ఫలితాలు సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మొత్తం 1324 మంది పరీక్షలు రాయగా 915 మంది ఉత్తీనులై 69.11 శాతం ఫలితాలు సాధించారు. 640 మంది బాలురు పరీక్షలు రాయగా 375 మంది ఉత్తీర్ణులై 58.59 శాతం ఫలితాలు సాధించారు. 684 మంది బాలికలు పరీక్షలు రాయగా 540 మంది ఉత్తీనులై 78.95 శాతం ఫలితాలు సాధించారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కూడా ఫలితాలు మెరుగయ్యాయి. విద్యార్థులకు ఎఫ్ ఆర్ ఎస్ అమలు చేయడంతో పాటు ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేసి ఉత్తీర్ణత సాధించేలా ప్రిన్సిపాల్, లెక్చరర్లు చర్యలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉంది. ఇది ఇలా ఉండగా ఇంటర్ ప్రథమ సంవత్సరం జనరల్ కోర్సుల ఫలితాల్లో నల్లగొండ జిల్లాలో 11281 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7086 మంది ఉత్తీనులై 62.81 శాతం ఫలితాలు సాధించారు. సూర్యాపేట జిల్లాలో 6609 మంది పరీక్షలు రాయగా 4137 మంది పాసై 62.60 శాతం ఫలితాలు సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 5178 మంది పరీక్షలు రాయగా 31 24 మంది ఉత్తీర్ణులై 60.33 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం వృత్తి విద్యా కోర్సుల్లో నల్గొండ జిల్లాలో 1834 మంది పరీక్షలు రాయగా 1004 మంది ఉత్తీనులై 54.74 శాతం ఫలితాలు సాధించారు. సూర్యాపేట జిల్లాలో 1575 మంది పరీక్షలు రాయిగా 815 మంది ఉత్తీనులై 51. 94 ఫలితాలు సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1373 మంది పరీక్షలు రాయగా 681 మంది ఉత్తీర్ణులై 49.60 శాతం ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కూడా బాలికలదే హవా కొనసాగింది.

# వైద్యశాఖలో వసూళ్ల సునామీ..

**యాదాద్రిలో కోట్ల దందా బట్టబయలు!**

**ఉద్యోగాల పేరుతో ఊచకోత..**

**వసూలు రాజా ముఠా దందా వెలుగులోకి!**

**ఔట్సోర్సింగ్ సిబ్బందిపై మోసం..**

**ఒక్కొక్కరి నుంచి 2 లక్షల వసూళ్లు!**

**అసలు సూత్రధారి ఎవరు?**

యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త: జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖను కుదిపేస్తున్న భారీ వసూళ్ల కుంభకోణం వెలుగులోకి వస్తుండడంతో జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం రేగింది. ప్రభుత్వంలో శాశ్వత ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఔట్సోర్సింగ్ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని సాగిన ఈ మోసం కోట్ల రూపాయల స్థాయికి చేరినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వసూలు రాజా గా పేరుగాంచిన ముఠా నాయకులు, అతని అనుచరులు కలిసి అమాయక సిబ్బందిని మోసం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందినే ఈ ముఠా లక్ష్యంగా ఎంచుకుంది. ఉద్యోగ భద్రతపై ఉన్న అనిశ్చితి, రెగ్యులరైజేషన్‌పై ఉన్న ఆశలను ఉపయోగించుకుని, మీ ఫైల్ ఫైనల్ స్థాయిలో ఉందని,త్వరలో ఆర్డర్ వస్తుందని అంటూ నమ్మబలికింది. ఒక్కొక్కరి నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేసినట్లు బాధితులు చెబుతున్నారు. ఇప్పటివరకు కనీసం 60 మందికిపైగా సిబ్బందినుంచి రూ.1 కోటి వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ మోసంలో బాధితులు ఎక్కువగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందే కావడం గమనార్హం. కొందరు నెల జీతం రూ.10-15 వేల మధ్యే ఉన్నప్పటికీ, ఉద్యోగం శాశ్వతం అవుతుందనే ఆశతో పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం వారు బంగారం తాకట్టు పెట్టడం, ప్రైవేట్ ఫైనాన్స్‌ల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకోవడం వంటి పరిస్థితులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు మోసంబయటపడడంతో అప్పుల భారంతో కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయి. ఈ దందాలో మధ్యవర్తులు కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. కొందరు తమను పలుకుబడిన వ్యక్తుల అనుచరులుగా, మరికొందరు ఉన్నతాధికారులతో నేరుగా పరిచయాలు ఉన్నట్లు చెప్పి సిబ్బందిని నమ్మబలికినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫైల్ క్లియర్ అవుతుందని,పేరు లిస్ట్‌లో ఉందని కొన్ని రోజుల్లో ఆర్డర్ వస్తుందనిఅంటూ దశలవారీగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. కొంతమంది బాధితులకు నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లు, ఫైల్ నోట్లు, ఆర్డర్ కాపీలు చూపించి మరింత నమ్మకం కలిగించినట్లు ఆరోపణలు లేకపోలేదు. డబ్బుల లావాదేవీలు ఎక్కువగా డిజిటల్ రూపంలో జరిగాయని సమాచారం. గూగుల్ పే, ఫోన్‌పే, బ్యాంక్ ట్రాన్స్ ఫర్ ల ద్వారా డబ్బులు తీసుకున్నట్లు ఈ కేసును చేదిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్గొండ పోలీసులు గుర్తించినట్లు సమాచారం. కొన్ని సందర్భాల్లో నగదు రూపంలో కూడా వసూళ్లు జరిగాయని బాధితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బ్యాంక్ ఖాతాలు, యూపీఐ ట్రాన్సాక్షన్లు, కాల్ డేటా రికార్డులు, వాట్సాప్ చాట్‌లను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమై, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు , పోలీసు విభాగం కలిసి ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. బహుళ కోణాల్లో విచారణ కొనసాగుతోంది. డబ్బులు ఏ ఖాతాలకు వెళ్లాయి? వాటిని ఎవరు ఉపసంహరించుకున్నారు? ముఠాలో ఉన్నవారి మధ్య సంబంధాలు ఏమిటి? అనే అంశాలపైలోతుగాపరిశీలిస్తున్నారు. ఇప్పటికే కొంతమంది కీలక అనుమానితులను గుర్తించినట్లు సమాచారం. ఈ కుంభకోణంలో కొంతమంది పలుకుబడి కలిగిన లేదా శాఖలోని లోపలి వ్యక్తుల ప్రమేయం ఉండొచ్చన్న అనుమానాలు బలపడుతున్నాయి. సిబ్బందిని నమ్మించే విధానం, నకిలీ పత్రాల తయారీ, భారీ మొత్తంలో డబ్బుల వసూళ్లు, ఇవన్నీ చూస్తే ఇది ఒక ప్రణాళిక బద్ధంగా నడిపిన నెట్‌వర్క్ అని అధికారులు భావిస్తున్నారు. ముఠా నాయకుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు ముమ్మరం చేశాయి.ఈ ఘటనతో వైద్య ఆరోగ్యశాఖ ప్రతిష్టకు గణనీయమైన దెబ్బ తగిలింది. ప్రజల్లో శాఖపై అనుమానాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఔట్సోర్సింగ్ సిబ్బందిలో భయం, నిరాశ నెలకొంది. మా భవిష్యత్తు ఏమవుతుంది? అనే ఆందోళన వ్యక్తమవుతోంది. కొందరు సిబ్బంది ఉద్యోగాలపై కూడా అనిశ్చితి వ్యక్తం చేస్తున్నారు. బాధితులు తమకు న్యాయం చేయాలని, చెల్లించిన డబ్బులు తిరిగి ఇప్పించాలని, మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ తరహా మోసాలకు ముగింపు పలకాలని, ఔట్సోర్సింగ్ సిబ్బందికి స్పష్టమైన విధానాలు రూపొందించాలని కోరుతున్నారు.ప్రభుత్వం కూడా ఈ వ్యవహారాన్ని అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు సమాచారం. ఉన్నతాధికారులు సమగ్ర నివేదిక కోరినట్లు తెలుస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని సంకేతాలు ఇస్తున్నారు. త్వరలోనే ఈ కేసులో కీలక అరెస్టులు జరిగే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. జిల్లాలో సంచలనం రేపిన ఈ వసూళ్ల దందా వెనుక అసలు సూత్రధారి ఎవరు? ఎంత మొత్తం చేతులు మారింది? ఈ నెట్‌వర్క్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారు? అన్న ప్రశ్నలకు సమాధానాలు రాబోయే రోజుల్లో వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అధికారుల దర్యాప్తుపైనే జిల్లా ప్రజల దృష్టి నిలిచింది.

# మూగ రోదన

**నిర్మించిన తొట్లల్లో నీళ్ల ఉంటే ఒట్టు..**


**లక్ష్యం చేరని నీటితొట్లు.. దాహంతో అలమటిస్తున్న పశువులు..**

**ఉపాధి హామీ పథకంలో కోట్ల రూపాయలతో నిర్మించిన ప్రజాధనం వృథా.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 33.02 లక్షల మూగ జీవాలు**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పశువుల దాహార్తిని తీర్చేందుకు ఉపాధి హామీ పథకం కింద భారీగా నిర్మించిన నీటి తొట్లు ప్రస్తుతం నిరుపయోగంగా మారి మూగజీవుల రోదనగా మారాయి. గ్రామాల పరిసరాల్లో, చెరువుల దగ్గర, పశువుల మేత ప్రాంతాల్లో నిర్మించిన ఈ తొట్లు నీటి లేమితో ఖాళీగా ఉండటం వల్ల పశువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో నీటి అవసరం మరింతగా పెరిగింది. అయితే పశువుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ సదుపాయాలు మాత్రం ఎక్కడా ప్రయోజనం చేకూర్చలేకపోతున్నాయి. చాలా గ్రామాల్లో తొట్లు నిర్మాణం పూర్తయినప్పటికీ, నీటి సరఫరా కోసం ఎలాంటి శాశ్వత ఏర్పాట్లు చేయకపోవడం గమనార్హం. జిల్లాలో అనేక మండలాల్లో లక్షల నుంచి కోట్ల రూపాయల వరకు నిధులు ఖర్చు చేసి ఈ తొట్లు నిర్మించినట్లు అధికారిక రికార్డులు చెబుతున్నాయి. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. కొన్నిచోట్ల బోర్లు ఎండిపోవడం, మరికొన్ని చోట్ల మోటార్లు చెడిపోవడం, ఇంకొన్ని చోట్ల విద్యుత్ సరఫరా లేకపోవడం వల్ల నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. నిర్వహణ లోపం కూడా సమస్యను మరింత తీవ్రతరం చేసింది. పశువులు దాహంతో గ్రామాల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొన్నిచోట్ల చెరువులలో మిగిలిన మురికి నీటినే తాగుతూ జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల పశువుల ఆరోగ్యం దెబ్బతింటోంది. పాల ఉత్పత్తి తగ్గిపోవడంతో రైతులకు ఆర్థిక నష్టం వాటిల్లుతోంది. ఉపాధి హామీ పథకం లక్ష్యం గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పనతో పాటు గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి చేయడం. అయితే ఈ నీటి తొట్ల వ్యవహారంలో మాత్రం లక్ష్యం పూర్తిగా దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది. కేవలం పనులు చూపించడానికి నిర్మాణాలు చేసి, తర్వాత వాటిని పట్టించుకోకపోవడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక రైతులు, పశుపాలకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు."తొట్లు కట్టడమే కాకుండా వాటిలో నీరు ఉండేలా శాశ్వత చర్యలు తీసుకోవాలి. లేదంటే ఇలాంటి పనులకు అర్థం ఉండదు" అని వారు స్పష్టం చేస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు వెంటనే స్పందించి, పనిచేయని బోర్లను మరమ్మతు చేయడం, కొత్త నీటి వనరులను ఏర్పాటు చేయడం, విద్యుత్ సరఫరా సమస్యలను పరిష్కరించడం వంటి చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే నిర్మించిన తొట్లపై సమగ్ర సమీక్ష నిర్వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు చేపడితేనే పశువుల దాహార్తి తీరే అవకాశం ఉంది. లేదంటే ఉపాధి హామీ పథకంలో నిర్మించిన ఈ నీటి తొట్లు కేవలం కాగితాలపైనే మిగిలిపోయి, మూగజీవుల రోదనగా నిలిచిపోతాయి.

**మూగ జీవాల లెక్క ఇలా:**

ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 33 లక్షల 2వేల895 మూగజీవాలు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నల్గొండ జిల్లాలో 15,68,825 ,యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎనిమిది లక్షల43వేల125 , సూర్యాపేట జిల్లాలో 8 లక్షల 90 వేల 945 మూగజీవాలు ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నల్గొండ జిల్లాలో 1119 21 పశువులు ,208847 గేదేలు, 9,55,981 గొర్రెలు, 2,84,076 మేకలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 67, 144 పశువులు, 1,0 7,444 గేదేలు, 5,45,295 గొర్రెలు, 1,23,242 మేకలు, సూర్యాపేట జిల్లాలో 2,37,728 పాడి సంపద ,5,68,529 గొర్రెలు ,84 ,688 మేకలు ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.



# మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న ముఠా అరెస్టు

**10 సెల్ ఫోన్లు సీజ్**

**పరారీలో కంపెనీ సిఈఓ, డైరెక్టర్లు**

**నల్లగొండ అడిషనల్ ఎస్పీ రమేష్**




**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త .ఏప్రియల్ 12 ,** తక్కువ కాలంలో లక్షలు సంపాదించ వచ్చని రంగుల లోకం చూపిస్తూ, కోట్లు సంపాదించ వచ్చనే మాయమాటలతో మల్టీలెవల్ మార్కెటింగ్ పేరుతో అమాయక ప్రజలను నిరుద్యోగ యువతను బురిడీ కొట్టిస్తున్న ముఠా సభ్యులను నల్గొండ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు . నల్లగొండ జిల్లా పోలీసు కేంద్రం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్ కేసు కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మహారాష్ట్ర లోని పుణె కు చెందిన వినోద్ తుకారాం ఖుటే అనే వ్యక్తి 2016 లో మొబైల్ రీఛార్జులు, ఆన్ లైన్ పేమెంట్స్, హోటల్ బుకింగ్స్ చేసుకునేలా వర్చువల్ ఇంటెలిజెన్స్ పేమెంట్ సిస్టమ్ పేరుతో యాప్ ను ప్రారం భించాడు. యాప్ ను ప్రమోట్ చేయటంకోసం 29 రాష్ట్రాలలో వివిధ స్టేజ్ లలో ఏజెంట్ లను నియమించుకుని యాప్ తీసుకున్న వారికి ప్రైమ్ మెంబర్ షిప్ కోసంమని రూ1,995 తమ ఏజెంట్ల ద్వారా వసూలు చేశారు. మెంబర్షిప్ ఉన్న వారు చేసే ప్రతీ ట్రాన్సాక్షన్ కు ఎక్కువ కమీషన్ తో పాటు ప్రతి రోజు7 రూపాయలు అకౌంట్ లో యాడ్ చేస్తామని నమ్మించారు. కొద్ది రోజులు పేమెంట్ చేసిన తరువాత మెంబర్స్ కొత్త సభ్యుల ను చేర్చాలని పిరమిడ్ స్ట్రక్చర్ లో సభ్యులను చేర్పిత్తే అందుకు భారీగా రిఫరల్ కమీషన్ ఇస్తామని ఏజెంట్లు వారిని నమ్మించారు. కంపెనీ ఇచ్చిన టార్గెట్ లు పూర్తి చేసినా కూడా వారికి కమిషన్ లు తమ ఖాతాలో జమచేయలేదు . తమ కమీషన్లు చెల్లించాలని అడిగిన బాధితులకు విఐపి ట్రేడింగ్ రూ10 వేలు డిపాజిట్ చేస్తే 3నుంచి 5 శాతం అదిక వడ్డీ, విఐపి ప్రాపర్టీస్ లలో ప్లాట్లు కొంటె100 శాతం లాభాలు అంటూ మోసపూరిత ప్రకటనలతో ఆశ చూపించారు. కొద్ది రోజుల తరువాత మర్చంట్ అండ్ క్యూ ఆర్ కోడ్ పేరుతో మరో మోసానికి పాల్పడ్డారు.దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాదితులు పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు తో కేసు నమోదు చేసిన పోలీసులు నల్లగొండ డిఎస్పీ కె.శివరామిరెడ్డి ఆద్వర్యంలో దర్యాప్తు ప్రారం భించారు . ఇదిలా ఉండగా మరో ప్రాజెక్ట్ వేవ్ లో ప్రతి మెంబర్ లక్ష రూపాయల పెట్టుబడి పెడితే కొత్త కమీషన్ తో పాటు పాత డబ్బులు కూడా తిరిగి వస్తాయని చెప్పి ఈ నెల 11 న పట్టణంలోని లక్ష్మి గార్డెన్స్ సమీపంలో సమావేశం ఏర్పాటు చేశారు . సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని నిందితులను అదుపులోకి తీసుకుని వారి నుంచి 10 సెల్ ఫోన్లు సీజ్ చేశారు. కానాల లక్ష్మినారాయణ రావు ,పున్నం బాలకృష్ణ , ఉయ్యాల శ్రీనివాస్ ,కురాకుల రమేష్ ,గాజుల మహేష్ ,కోల కుశలయ్య ,మాదగొని సైదులు ,ముదుసు ఉమా శంకర్ ,ఒరుగంటి శంకర్ గుడపూరి లింగస్వామి అరెస్టు అయిన వారిలో ఉన్నారు . సిఈఓ వినోద్ తుకారాం ఖుటే తోపాటు డైరెక్టర్లు సుమిత్ పురాంక్ ,కల్యాణ్ చక్రవర్తి , గుమ్మల సత్యనారాయణ , గుమ్మల అభినాష్ పరారీలో ఉన్నారు . సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో జీవితాలను నాశనం చేసుకోవద్దని,ఆధిక లాభాలు ,కాష్ బ్యాక్ ఆఫర్ల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ,ఎవరైనా ఇలాంటి మోసలకు పాల్పడితే తక్షణమే సమీప పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని అడిషనల్ ఎస్పీ రమేష్ సూచించారు . కేసులో చాకచక్యంగా వ్యవహరించి ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న నల్గొండ టు టౌన్ సిఐ ఎస్ రాఘవ రావు, నల్గొండ రూరల్ ఎస్ఐ సైదా బాబు , సిబ్బందిని ఎస్పీ అభినందించినట్లు అడిషనల్ ఎస్పీ రమేష్ తెలిపారు .

## కందిమళ్ల రాంరెడ్డి సేవలు చిరస్మరణీయం



**చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** చిట్యాల మున్సిపాలిటీకి చెందిన ప్రమోద సాహితీ చిట్యాల మండల అధ్యక్షుడు కందిమల్ల రాంరెడ్డి ఇటీవల మృతిచెందారు. ఆదివారం ఆయన వ్యవసాయ క్షేత్రంలో ప్రమోద సాహితి చిట్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వ హించిన సంస్మరణ సభకు ఏఎంసీ అధ్యక్షురాలు నర్రా వినోద హాజరై సాహితీ మిత్రులతో కలిసి రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాంరెడ్డి వృత్తిపట్ల అపారమైన అంకితభావంతో పనిచేసిన ఆదర్శ ఉపాధ్యాయుడని విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తిగా నిలిచారని పేర్కొన్నారు. తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ మాట్లాడుతూ రాంరెడ్డి సమున్నత విలువలు కలిగిన వ్యక్తి అని క్రమశిక్షణ, స్వయంకృషితో ఉన్నత స్థానాన్ని అధిరోహించారని గుర్తు చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా చిట్యాలలో ప్రమోద సాహితి అధ్యక్షులుగా పనిచేసిన కందిమల్ల రాంరెడ్డి అందించిన సేవలు చిర స్మరణీయమని కొనియాడారు. హిందీ ఉపాధ్యాయుడిగా, ప్రభుత్వ కళాశాల లెక్చరర్‌గా ఎన్నో మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన గొప్ప గురువుగా గుర్తింపునందుకున్నారని తెలిపారు. పశువుల కాపరి స్థాయి నుంచి ప్రధానాచార్యుల దాకా ఎదిగిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని గొప్ప విలువలతో కూడిన ఒక తరానికి ఆయన ప్రతినిధిగా నిలిచారని తెలిపారు.ప్రమోద సాహితి అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సింగిల్ విండో మాజీ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, సృజన సాహితి జిల్లా అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ చొల్లేటి యోగేంద్రనాథ్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, ఏళ్ల అనంతరెడ్డి, రాంరెడ్డి కుటుంబ సభ్యులు వేణుగోపాల్ రెడ్డి, విజయ, యశోదర, ప్రేమలత, శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12**



మండలంలోని చెరువుగట్టు గ్రామానికి చెందిన గంట మల్లయ్య (పెద్ద గొల్ల) దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా, వారి కుమారుడు గంట శంకర్ మరియు కుటుంబ సభ్యులను పలువురు ప్రముఖులు పరామర్శించారు.ఈ సందర్భంగా చెరువుగట్టు మాజీ ఎంపిటిసి మేకల రాజిరెడ్డి , చిరుమర్తి ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేసి, ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. అంతేకాక, ఎల్లవేళలా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు .ఈ కార్య క్రమంలో గుంటి నరేష్ , రేగట్టే రాజశేఖర్ రెడ్డి , ఖమ్మంపాటి వెంకటయ్య గౌడ్, రేగట్టే నర్సిరెడ్డి , మచ్చ లింగయ్య , మల్గా శంకర్, బాలం భిక్షం, గౌరీదేవి నరసింహ, వంపు లింగయ్య, బి.ఆర్.ఎస్ కార్యకర్తలు మరియు గ్రామస్తులు హాజరై మృతునికి ఘన నివాళులు అర్పించారు.

## వెలిమినేడులో యువజన కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశం

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం లోని వెలిమినేడు గ్రామంలో యువజన కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశం ఆదివారం నిర్వహించారు. నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నాయకత్వం లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా గ్రామ స్థాయిలో యువజన కాంగ్రెస్ నాయకులు చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. యువతే పార్టీకి బలం అని, నాయకులు ఐక్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ఈసమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**చివ్వెంల, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త):**



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల నేపథ్యంలో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన చివ్వెంల మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని చందుపట్ల (బి) గ్రామానికి చెందిన ఎడ్ల సౌజన్య (17) ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఒక సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించినందుకు మనస్తాపంతో ఈ దారుణానికి పాల్పడి నట్లు సమాచారం. సౌజన్య జిల్లా కేంద్రంలోని శ్రీ భాష్యం వొకేషనల్ జూనియర్ కళాశాలలో చదువుతోంది. ఆదివారం విడుదలైన ఫలితాల్లో ఒక సబ్జెక్టు తప్పిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురైంది. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో అక్కతో కలిసి టీవీ చూస్తుండగా, అక్క బయటికి వెళ్లిన అనంతరం బాత్రూంలోకి వెళ్లి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కొద్దిసేపటి తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక.

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12**



నార్కట్ పల్లి మండలంలోని అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ నూతన కార్య వర్గమును అమ్మనబోలు పాఠశాల పూర్వపు వ్యాయామ ఉపాధ్యాయులు అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ చింతకాయల పుల్లయ్య తెలిపారు. అమ్మనబోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009 బ్యాచ్ నుండి 2020 బ్యాచ్ వరకు చదువుకున్న 11 బ్యాచ్ల లో ఉన్న 2000 మంది విద్యార్థిని విద్యార్థులతో ఏర్పాటు చేసుకున్న అమ్మనబోలు స్టూడెంట్ ఫౌండేషన్ అధ్యక్షులుగా జటంగి లింగస్వామి,ప్రధాన కార్యదర్శిగా బత్తుల ఉమారాణి, కోశాధికారిగా వల్లాజీ శివకుమార్, ముఖ్య సలహా దారులుగా ఎల్లంకి నవీన్, ఉపాధ్యక్షులు,సంయుక్త కార్య దర్శులు, ప్రచార కార్యదర్శులు మరియు కార్యనిర్వాహక సభ్యులుగా, జై మహేష్, టి మహేష్,డి ప్రశాంత్, ఏ శిరీష, సిహెచ్ సునీత, ఎస్ స్వాతి, కె నవీన్,జక్కు శివ, రాపోలు శివ, కే శంకర్,భాను,ఎన్ గణేష్,పారిజాత, ఎస్కే అన్వర్,ఎస్ సునీల్, వి శ్రీకాంత్, ఏ ఉపేందర్, డి గణేష్, జె స్వామి, ఏ రమ్య, వి అనుష, ఎస్ తేజ, కే శ్రవణ్, ఎల్ శంకర్,పి రాజ్యలక్ష్మి, జే శ్రవణ్, బి మణికంఠ, శివ, కే సాయికృష్ణ లను ఎన్నుకున్నారు. అనంతరం ఫౌండేషన్ సభ్యులు అయిన బాసాని హరీష్ సతీమణి అనారోగ్యం తో రెండు రోజుల క్రితం అకాల మరణం పొందగా వారికి ఉన్నటువంటి 45 రోజుల చిన్న పాప తల్లిపాలకు దూరమైనందున, ఆ పాపకి పాల ఖర్చుల నిమిత్తం తక్షణ సహకారంగా 5000 రూపాయలను ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శేఖర్, సాయికుమార్, గణేష్,నరేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పండరి కుటుంబానికి టిపిసిసి నేత దైద పరామర్శ



**కట్టంగూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త,** కట్టంగూరు మండల కేంద్రంలో పద్మశాలి కాలనీకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నల్ల పండరి సతీమణి నల్ల చంద్రకళ ఇటీవల మృతి చెందడంతో వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# పూలే అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయండి

**పెద్దవూర ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఏప్రిల్ మాసంలో మహానీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా ఏప్రిల్ 19న నిర్వహించనున్న పూలే - అంబేద్కర్ జన జాతరను జయప్రదం చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్) జిల్లా నాయకులు దొంతాల నాగార్జున పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పూలే-అంబేద్కర్ జన జాతర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానీయుల ఆశయ సాధన కోసం కేవిపిఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలించి, మనుషులంతా సమానమనే భావనను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం ఆధారంగా సమాజాన్ని విభజించడం సరికాదని స్పష్టం చేశారు. దళితుల సమగ్ర అభివృద్ధి కోసం కేవిపిఎస్ అనేక ఉద్యమాలు నిర్వహించిందని, జస్టిస్ పున్నయ్య కమిషన్, ఎస్సీ-ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు, స్మశానవాటికల భూముల కేటాయింపు వంటి అంశాలలో విజయాలు సాధించిందని తెలిపారు. ఇంకా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన దళిత నిరుద్యోగుల కోసం ఎస్సీ స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేయాలిప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించాలి దాడుల బాధితులకు



ఇవ్వాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలి సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులను ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి హాస్టల్‌లకు పక్కా భవనాలు నిర్మించాలి. ఈ సమస్యల సాధన కోసం భవిష్యత్తులో ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు. పూలే-అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఏప్రిల్ 19న నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఉదయం 11 గంటలకు ఆట-పాట-మాట కార్యక్రమాలతో జన జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ పెద్దవూర మండల అధ్యక్షులు దోరేపల్లి మల్లయ్య, బొడ్డు రమేష్, మద్దిమడుగు రవి, శ్రీరాములు,ప్రభాకర్ సైదమ్మ, లక్ష్మమ్మ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన ధాన్యాన్ని తరలించండి మద్దతు ధర పొందండి.

**ఏప్రిల్ 12. ప్రభాతవార్త:.**

మధ్య దళారులను ఆశ్రయించి మోసపోకుండా రైతులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని నిడమనూరు ఏఎంసీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఏఎంసీ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, స్థానిక సర్పంచ్ మేకల వెంకట్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి,పాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చూడాలని కేంద్రాల సక్రమ



నిర్వహణకు రైతులు నిర్వాహకులకు సహకరించాలన్నారు. కేంద్రంలో రైతులకు కనీస మౌలిక వసతులు కల్పిస్తూ సీరియల్ ప్రకారంగా కాంటాలు వేసి సకాలంలో ఎగుమతులు చేసి దిగుమతులు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామచంద్రయ్య, ఉప సర్పంచ్ జనార్ధన్, సి ఆర్ పి రేణుక, సీసీ హేమ నాయక్, పిఈటి సైదులు, గ్రామ సమాఖ్య నాయకులు, వార్డు సభ్యులు, వివో ఏలు, రైతులు తదితరులున్నారు

# యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

**త్రిపురారం,ఏప్రిల్ 12. ప్రభాతవార్త:.**

నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా తమకు ప్రావీణ్యత ఉన్న రంగాలను ఎంచుకొని తమ జీవనోపాదనను మెరుగుపరుచుకునేలా స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని రాగడ పశి వార్ లో గల మారెమ్మ గుడి చౌరస్తాలో కుంకుడు చెట్టు తండా సర్పంచ్ పానుగోతు కిషన్ ఏర్పాటుచేసిన మెడికల్ షాప్ ను స్థానిక సర్పంచ్ షేక్ సఫియా బేగం,మండల, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి, దానావత్ భాస్కర్ నాయక్, అనుముల శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులు గ్రామీణ వైద్యులుగా వ్యాపార దృక్పథాన్ని విడనాడి సేవా దృక్పథంతో



సామాజిక సేవా భావంతో పేదలకువైద్య సేవలందించాలన్నారు. అనంతరం స్థానిక మారెమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు వెంకట్రాం నాయక్, సైదా నాయక్, బిచ్చు నాయక్, నాయకులు బొల్లం వెంకటేశ్వర్లు, పాండు నాయక్, కాంతారావు, రాజు నాయక్, మాదా ధనలక్షి ్మ, పులి కృష్ణయ్య, రవి నాయక్ తదితరులున్నారు

## హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:**

హిందువులంతా ఐక్యతతో సాగుతూ హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని హిందూ సమ్మేళనం సమితి అధ్యక్షులు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. ఈనెల 13వ తేదీ సోమవారం హాలియా లక్షీ ్మనరసింహ గార్డెన్స్ లో నిర్వహించే హిందూ సమ్మేళన కరపత్రాన్ని ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆవిష్కరించారు. . కార్యక్రమంలో సిఐ సతీష్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, గుర్రం ప్రభాకర్ రెడ్డి, మంద నర్సిరెడ్డి, మురళి, గుండా కృష్ణమూర్తి, గార్లపాటి శోభ, రవీందర్, సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**గుర్రంపోడు, ఏప్రిల్ 12,ప్రభాతవార్త**

: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కరుణశ్రీ సూచించారు మండలంలోని కొప్పోలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆది వారం ఆమె ప్రారంభించి మాట్లాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి గ్రామపంచాయతీ సర్పంచ్ బొమ్మ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ మారుపాక శంకర్ ఉప సర్పంచ్ అయితగోని వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆవుల వెంకన్న యాదవ్,నరేష్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

## రామన్నగూడెం ఎస్టీ కాలనీలో నీటి పైపులైన్ ధ్వంసం

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త)**

:మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఎస్టీ కాలనీవాసులకు నీటి సరఫరా చేసే గ్రామపంచాయతీ బోరు పైపులైన్‌ను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో ఆదివారం కాలనీలో నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, రాత్రివేళ మద్యం సేవించి కొంతమంది ఆకతాయిలు ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు

# నాగార్జున సాగర్ వార్త

## మహనీయుల విగ్రహాలకు రంగులు వేసిన మున్సిపల్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 12:**

హాలియా మున్సిపాలిటీలోని మండల పరిషత్ కార్యాలయం ముందు ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని బాపు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి తన సొంత నిధులతో రంగులు వేయించారు.



అంబేద్కర్ జయంతిని పురస్కరించని తన సొంత నిధులు 30 వేల రూపాయలతో విగ్రహాలకు రంగులు వేయించి ముస్తాబు చేయించారు. మహనీయుల విగ్రహాలకు రంగులు వేయించిన చైర్మన్ చంద్రారెడ్డిని అనుముల మండలంలోని బడుగు, బలహీన వర్గాల ప్రజలు దళిత నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుర్రంపోడు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**





:మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మ ంచి ప్రతిభను కన ˇపరిచినట్లు ప్రి న్సి పాల్ మహ్మద్ పారూక్ తెలిపారు. ద్వితీయ సంవ త్సరంలో 36 మందికి గాను 36 మంది ఉత్తీర్ణత సాధించి నూరుశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 38 మందికి గాను 36 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంఈసీ ఇంటర్ విద్యార్థి మామిళ్ల శరత్‌కుమార్ 940 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో షేక్ సాజిద్ 839 మార్కులు సాధించి ప్రతిభ కనపర్చారు. సీఈసీ మొదటి సంవత్సరంలో అయిటిపాముల శివచరణ్ 451 మార్కులు సాధించాడు. ఎంఈసీ విభాగంలో జీడిమెట్ల సాయికుమార్ 418 మార్కులు సాధించాడు. కళాశాల విద్యార్థులను పిన్సిపాల్ పారూఖ్, అధ్యాపకబృందం అభినందించారు

## ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలాల్లో 99 శాతం ఉత్తీర్ణత

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 12:**

ఆదివారం విడుదల అయినా ఇంటర్ ఫలితాలల్లో స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే 99శాతం ఉతిర్ణత సాధించిన తిరుమలగిరి సాగర్ కేజీబీవీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్స్ లో సత్తాచట్టారు. 25 మంది ఉండగా 24 మంది ఉత్తీర్ణత సాధించారు, కాలేజీ టాపర్గా పి. సౌమ్య 475/500, 14 మంది విద్యార్థులు 400 మార్కులు పైబడి సాధించారని పాఠశాల ప్రత్యేక అధికారి ఎం కవిత ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు



# అన్ని గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలి

**మర్రిగూడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:**



మర్రిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంనుండి కుదబక్ష్‌పల్లి గ్రామానికి తరలించినందుకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను మర్రిగూడ మాజీ ఎంపీపీ,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అనంతరాజుగౌడ్ ఆదివారం హైదరాబాద్ ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పూలబోకె అందజేసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ పరిసర ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కమ్యూనిటీహెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేసి,స్వయంగా అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో గత కొన్ని సంవత్సరాలుగా కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రెండు ఒకే ఆవరణలో ఉండి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి.రెండు సెంటర్స్ ఒకేచోటఉండి వైద్య సేవలు అందించడంలో మండల వ్యాప్తంగా ఉన్న కొన్ని గ్రామాల ప్రజలు వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులకు గురవుతున్నారు.రెండు ఒకేచోట ఉండడంవల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరదని భావించి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండలంలోని మరొక గ్రామానికి తరలించాలని గతంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిదామోదరం రాజనర్సింహ,రాష్ట్ర హెల్త్ కమిషనర్,జిల్లా కలెక్టర్‌లకు ఇట్టి సమస్యను వివరించి వినతి పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సమస్యను పరిశీలించిన మంత్రి,అధికారులు మండల పరిధిలోని కుదబక్షపల్లి గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తరలించి అక్కడి పరిసర ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ,ఉన్నతాధికారులను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఖుదబక్షపల్లి గ్రామంలో పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారికి ఆరోగ్యకరమైన జీవితాన్ని అందజేయాలని వైద్య సిబ్బందిని కోరుకున్నారు.అయితే మర్రిగూడ మండలంలోని ఏడు సబ్ సెంటర్లలో భాగంగా ఖుదా బక్షపల్లి గ్రామం నుండి ఎన్ఐఎన్ కోడ్ నెంబర్‌తో లాగిన్ అవుతూ మర్రిగూడ మండల కేంద్రంలోనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్య అధికారులు సిబ్బంది కొనసాగించడం కొసమెరుపు.

# డాన్ బోస్కో ఇంటర్మీడియట్ విద్యార్థుల ప్రభంజనం










**చండూరు,ఏప్రిల్12,ప్రభాతవార్త:**

ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో చండూరు పట్టణంలో గల డాన్ బోస్కో జూనియర్ కళాశాలచండూరు పట్టణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రభంజనం సృష్టించారు.ద్వితీయ సంవత్సరంలో మొత్తం 155మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా,అందులో 141మంది ఉత్తీర్ణత సాధించి 91 ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు.ప్రథమ సంవత్సరంలో 122 మంది విద్యార్థులకు 98 మంది ఉత్తీర్ణత సాధించి 81 ఉత్తీర్ణత శాతం సాధించారు.ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులలో ముఖ్యంగా -మహ్మద్ సమీరా బేగం (ఎంపిసి ద్వితీయసంవత్సరం) 989/1000 మార్కులు సాధించగా,నడికుడి శ్రీవిద్య 987/1000,జక్కలి విజయ్ కుమార్ 985/1000 మార్కులు సాధించారు.అదేవిధంగా సీలం ప్రణయ్ కుమార్ (బైపిసి,ద్వితీయ) 969/1000,ఇరిగి తేజశ్రీ (సిఈసి ద్వితీయ సం.)మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపిసిలో పుల్కరం శ్రీకాంత్,నలకునూరు అరవింద్, మారగోని భోనేశ్వరి విద్యార్థులు 466/470 మార్కులు సాధించి ప్రత్యేక ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు.ఆర్ట్స్ విభాగం లోరేనాటి అభిషేక్ (సిఈసి ప్రథమసం.) 401/500 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.ఈ సందర్భంగా ఘన విజయాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్,ఫాదర్ మరియన్న,వైస్ ప్రిన్సిపాల్ వినోద్ కుమార్,ఇతర అధ్యాపకులు అభినందించారు.విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం,ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు.

# ఇంటర్మిడియట్ ఫలితాల్లో మర్రిగూడలో అమ్మాయిలదే హవా....

**మర్రిగూడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:**



ఇంటర్ ఫలితాలలో మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో మాధగోని కావ్య 982 మార్కులతో,బైపీసీలో మస్కు స్పందన 881 మార్కులతో టాపర్లుగా నిలిచారు. ప్రథమసంవత్సరంలో చందన 442,శ్రీవల్లి 400 మార్కులతో సత్తా చాటారు.ఉత్తమ మార్కులతో ప్రతిభ చూపిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేశం, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# స్వర్ణ భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం...



**కోదాడ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**

స్వర్ణ భారతి ట్రస్ట్ నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం పట్టణంలోని రాజీవ్ చౌక్ చౌరస్తాలో ట్రస్ట్ ఏర్పాటుచేసిన హైటెక్ చలివేంద్రాన్ని ఆయన ట్రస్ట్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. స్వర్గీయ నాగుబండి రామ్మూర్తి, చక్క చెన్నయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రం వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా స్వర్ణ భారతి ట్రస్టు సభ్యులు ఎంతగానో సేవ చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం, వైకుంఠ రథం, ఉచిత వైద్య శిబిరాలు ఇంకా ఎన్నో పేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతు నిస్వార్థంగా సేవ చేస్తున్నారని కొనియాడారు. చలివేంద్రానికి మంచినీరు, నిర్వహణకు ముందుకు వచ్చిన దాతలు చక్క హరిబాబు, వరగాని రామకృష్ణ, నాగుబండి రంగాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు నీలా సత్యనారాయణ, ఒరుగంటి ప్రభాకర్, చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, ఒరుగంటి కిట్టు, ఇరుకుల్లా చెన్నకేశవ రావు, యాదా శ్రీనివాసరావు,యాద సుధాకర్, కాటేపల్లి నరసింహారావు, వెంపటి వెంకటరమణ, పత్తి నరేందర్, కొండూరు మాధవి, వంకాయల స్వాతి, గుడుగుంట్ల సాయి, దేవరశెట్టి శంకర్రావు, మల్లేశ్వరరావు, వంగవీటి గురునాథం, రవి తదితరులు పాల్గొన్నారు.




## ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్



**మర్రిగూడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:**

శివన్నగూడ గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులను గ్రామ సర్పంచి రాపోలు యాదగిరి ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామం చెరువు వెనుక దేవాలయ నిర్మాణ పనులలో భాగంగా ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందజేయాలని సర్పంచ్ గ్రామస్తులను కోరారు.

## సత్తా చాటిన కస్తూర్బా పాఠశాల విద్యార్థులు

**మర్రిగూడ,ఏప్రిల్12,ప్రభాతవార్త:**







ఇంటర్ మొదటి,ద్వితీయ సంవత్సరంలో మర్రిగూడ లోని కస్తూరిబా పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు.మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో దుబ్బ వైష్ణవి 417 మార్కులు,బైపిసిలో దివ్యరాణి 396.ద్వితీయ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో బి.శ్రావణి 900 బైపిసి గ్రూపులో ఎం.శృతి 875 మార్కులతో సత్తా చాటారు.మొదటి సంవత్సరంలో 22మంది విద్యార్థులకుగాను 19మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరంలో 25మంది విద్యార్థులుగాను 23మంది ఉత్తీర్ణతులు అయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎం.జ్యోతి తెలిపారు.

## భావన వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

**కొండమల్లేపల్లి,ఏప్రిల్12,ప్రభాతవార్త:**




ఆపదలో ఉన్నవారికి కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో అధిక సహాయాన్ని అందించి చేయూతనివ్వడం అభినందనీయమని కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి అన్నారు.దేవరకొండ పట్టణం ఆరో వార్డుకు చెందిన దువ్వ ప్రవీణ్ కుమార్ నాలుగు సంవత్సరాల కుమార్తె ఇటీవల అనారోగ్యానికి గురైంది.దీంతో కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులను ఆర్థిక సహాయాన్ని కోరారు.ఆదివారం భావన వైద్య ఖర్చుల నిమిత్తం కేఎంపి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో సేకరించిన 15వేల రూపాయలను సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు.నిరుపేద కుటుంబం కావడంతో నీలోఫర్‌లో వైద్యం చేయించుకుంటుండగా,హెల్పింగ్ హాండ్స్ సంస్థవారు ఆర్థిక సహాయం అందించడం హర్షనీయమన్నారు.చిన్నారి భావన త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి,కేఎంపి హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు భగవంతుడిని ప్రార్థించారు.దువ్వ ప్రవీణ్ సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ రాము,కూన భానుచందర్,పిల్లి మల్లేష్(సిఎ),బొడ్డుపల్లి మల్లికార్జున్,పొగాకు మల్లేష్ యాదవ్,గిరి వెంకటయ్య,అందుగుల పరమేష్,సదానందం,కుంభం గిరి,ఎండి లతీఫ్,ఆడెపు సతీష్,గోవర్ధన్, సుబ్బు,భూతరాజు అంజన్ కుమార్,గుండెబోయిన రవి,కేసాని రాజు,శీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పది లక్షల ఎకరాల భూములు పంచిన ఘనత ఎర్రజెండాదే

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**కట్టంగూర్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త,** నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో ఎర్రజెండా ఆధ్వర్యంలో పేదలకు పది లక్షల ఎకరాల భూములను పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. పీడిత ప్రజల విముక్తి, వెట్టి చాకిరి నిర్మూలన కోసం జరిగిన ఆ పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నాటి పోరాట స్ఫూర్తినే ఆదర్శంగా తీసుకుని నేటి తరాలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆదివారం కట్టంగూరు మండలంలోని చెరువు అన్నారం గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట అమరులు పసునూరి వెంకటరెడ్డి, ముసుకు వెంకటరెడ్డి ల 78వ సందర్భంగా స్మారక స్తూపాలకు నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నేటి పాలకులు పేదల భూములను లాక్కో వడమే పనిగా పెట్టుకున్నారని తీవ్రంగా విమర్శించారు. నాటి పోరాటంలో 3 వేల గ్రామాలకు విముక్తి కల్పించి గ్రామ రాజ్యాలను నెలకొల్పారని, "దున్నేవాడిదే భూమి" నినాదంతో పది లక్షల ఎకరాలను పేదలకు పంచారని తెలిపారు. ఆ పోరాటం కేవలం భూముల పంపిణీతో పరిమితం కాకుండా సామాజిక న్యాయం, సమానత్వం కోసం సాగిన మహత్తర ఉద్యమమని చెప్పారు. రజాకారుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా యువకులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన త్యాగాలను స్మరించుకుంటూ, అమరుల స్ఫూర్తి నేటికీ ప్రజా ఉద్యమాలకు దిక్సూచిగా నిలుస్తుందని జాన్ వెస్లీ పేర్కొన్నారు. నేటి పరిస్థితుల్లో పేదలు, కూలీలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటాలే మార్గమని తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి అవకాశాలతో సమ సమాజం సాధ్యమవుతుందని, సోషలిస్టు వ్యవస్థ ద్వారానే అసమానతలు తొలగుతాయని అన్నారు. ప్రభుత్వాలు పోలీసు, అధికార వ్యవస్థలను అడ్డంగా పెట్టుకుని ప్రజా ఉద్యమాలను అణచివేయాలని చూస్తే, మరింత బలంగా ప్రతిఘటన వ్యక్తమవుతుందని హెచ్చరించారు. అణిచివేతలు ఉన్నంతకాలం తిరుగుబాటు తప్పదని, తెలంగాణ సాయుధ పోరాటం దీనికి సాక్ష్యమని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో పాలక వర్గాలు దోపిడి వర్గాలకు అనుకూలంగా పనిచేస్తున్నాయని ఆరోపించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ నాటి అశేష త్యాగాల ఫలితంగానే వెట్టి చాకిరి నిర్మూలన సాధ్యమైం దన్నారు. వేలాది మంది అమరుల బలిదానాలతో వేల గ్రామాల్లో ప్రజలు స్వేచ్ఛను అనుభవిం చారని తెలిపారు. గడీల పాలన, భూస్వాముల దోపిడీకి వ్యతి రేకంగా జరిగిన పోరాటంలో ఈ ప్రాంతంలో నూ అనేక మంది అమరులయ్యారని గుర్తు చేశారు. అమరుల స్మారక స్తూపాలు శిథిలావస్థకు చేరకుండా పునర్నిర్మించి, వారి త్యాగాల స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు చేరవేయాల్సి న బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్య క్రమంలో ముందుగా అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని అమరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, బొజ్జ చిన్నవెంకులు, రాచకొండ వెంకన్న గౌడ్, నాయకులు చిలుముల రామస్వామి, గడగోజు రవీంద్రాచారి, శాఖ కార్యదర్శులు గద్దపాటి సుధాకర్, గంట వెంకన్న, మాజీ జెడ్పీటీసీ చిలుముల హేమంతయ్య, నకిరేకల్ మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, కక్కిరేణి రామస్వామి, రెడ్డిమళ్ళ బిక్షం, పొన్న అంజయ్య, శ్రీను, సురేష్, మల్లేష్, స్టాలిన్, యాదయ్య, అనంత రెడ్డి, ఇటికాల సురేందర్, సుధీర్, రామకృష్ణ, లింగయ్య, ఆంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

# కలిమెరను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

కలిమెర సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య
పారిశుద్ధం, మంచినీటికి ప్రాధాన్యత
ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లకు పారదర్శకత...
రోడ్లు, డ్రైనేజీలో మార్పునకు వాగ్దానం..
వేసవి నీటి ఎద్దడి నివారణకు చర్యలు...
ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వీరేశం సహకారంతో
ఐదేళ్లలో సౌకర్యాలతో నిండిన గ్రామమే లక్ష్యం..
ప్రభాతవార్త ఇంటర్వ్యూలో సర్పంచ్



**కట్టంగూర్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త కట్టంగూర్ మండలంలోని కలిమెర గ్రామ పంచాయతీ నందు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గ్రామం లోని మౌలిక సదు పాయాల కల్పన, ప్రభుత్వ పథకాల అమలుపై తన కార్యాచరణను ప్రక టించారు. శనివారం రోజున వార్తపత్రిక సర్పంచ్ తో జరిగిన ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. రాబోయే ఐదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు.**

**ప్రశ్న...**గ్రామంలో పారిశుద్ధం మెరుగు పరచడానికి మీ ప్రణాళిక ఏంటి? ముఖ్యంగా అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను ఎలా బాగు చేస్తారు..?

**సర్పంచ్ సమాధానం:** ముందుగా గ్రామంలోని ప్రతి వీధిలో చెత్త సేకరణ క్రమం తప్పకుండా జరిగేలా చూస్తాను. మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి, నీరు నిల్వ ఉండకుండా శాశ్వత డ్రైనేజీ పనులకు నిధులు కేటాయిస్తాం. స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో గ్రామాన్ని రోగాల బారి నుండి కాపాడటమే నా మొదటి ప్రాధాన్యత.

**ప్రశ్న ...** వేసవి కాలం వస్తోంది. గ్రామస్తులకు త్రాగునీటి ఎద్దడి కలగకుండా మీరు తీసుకుంటున్న చర్యలేమిటి?

**సర్పంచ్ సమాధానం:** గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయిస్తున్నాం. పైపులైన్ లీకేజీలను అరికడతాం, మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు అందేలా చూస్తాం. అవసరమైన చోట ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో కొత్త బోర్లు వేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

**ప్రశ్న...** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం అసలైన లబ్ది దారులకు అందేలా మీరు ఎలాంటి పారదర్శకత పాటిస్తారు?

**సర్పంచ్ సమాధానం:** ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎటువంటి రాజకీయం ఉండదు. గ్రామసభ ద్వారా నిజమైన నిరు పేదలను, సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారిని గుర్తించి జాబితా తయారు చేస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు దక్కేలా అధికారులతో సమన్వయం చేసు కుంటాను. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మరిన్ని ఇండ్లు మంజూరయ్యే విధంగా సహకారం కోరుతాము.

**ప్రశ్న....**వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లు మరియు ఇతర ప్రభుత్వ పథకాలు అందరికీ సకాలంలో అందుతున్నాయా..? అందని వారి కోసం మీరేం చేస్తారు...?

**సర్పంచ్ సమాధానం:** పెన్షన్ల పంపిణీ ప్రతి నెల ఒకటో అందేలా పర్యవేక్షిస్తున్నాను. సాంకేతిక కారణాల వల్ల నిలిచిపోయిన పెన్షన్లను పునరుద్ధరించడానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నాము. కొత్తగా అర్హత పొందిన వారికి వెంటనే దరఖాస్తు చేయిస్తాం.

**ప్రశ్న...** గ్రామంలోని అంతర్గత రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. వీటిపై మీ కార్యాచరణ ఏమిటి?

**సర్పంచ్ సమాధానం:** గ్రామంలోని మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడమే నా లక్ష్యం. ముఖ్యంగా పొలాలకు వెళ్లే దారులను బాగు చేయిస్తాం... నిధుల కోసం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని, జిల్లా కలెక్టర్ ని కలిసి ప్రత్యేక గ్రాంట్లు తీసుకు రావడానికి కృషి చేస్తాను.

**ప్రశ్న..** చివరగా, మీ ఐదేళ్ల పదవీ కాలం ముగిసేసరికి మీ గ్రామాన్ని ఎలా చూడాలను కుంటున్నారు.. ?

**సర్పంచ్ సమాధానం....** నా కలిమెర గ్రామాన్ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో అన్ని సౌకర్యాలతో కూడిన ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దబడే విధంగా, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో నా వంతు కృషి చేస్తాను. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరి సహకారంతో కలిసి పనిచేస్తాను.




## ఘనంగా అఖిల భారత కిసాన్ సభ 90వ వార్షికోత్సవం వేడుకలు

చిట్యాల రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త.:



అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 90వ వార్షికోత్సవ వేడుకలు చిట్యాల మండలంలోని వెలిమినేడు, ఉరుమడ్ల, చిన్నకాపర్తి గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యుడు అరూరి శ్రీను, రూపని ఇద్దయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై ఆయా గ్రామాల్లో ఏఐకేఎస్ జెండాను ఎగురవేసి మాట్లాడారు. దేశంలో తొంభై సంవత్సరాలుగా రైతులు, కూలీల సమస్యల పరిష్కారానికి అఖిల భారత కిసాన్ సభ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ నెల 14న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఏచూరి గార్డెన్‌లో జిల్లా మహాసభలు, ఈనెల 23, 24, 25 తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, అవిశెట్టి శంకరయ్య, కోనేటి రాములు, బెలిజ మల్లయ్య, శిరసు హన్మయ్య, ఈరమళ్ల వెంకన్న, ఈరమళ్ల శంకర్, మామిడి గణేష్, మెట్టు చిన్న అంజయ్య, బుచ్చిరెడ్డి, సత్తయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

బీజేపీ మండల అధ్యక్షుడు వెంకన్న ముదిరాజ్



**చిట్యాల రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న ముదిరాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోలు కేంద్రంలోని రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యాన్ని తాలు, తేమ పేరిట కాలయాపన చేయకుండా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు చేయాలమీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీకే మహేష్, శివకోటి ప్రవీణ్, గంట మల్లేష్, పీక సురేష్, కప్పల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ కాంట్రాక్టు ఉద్యోగి “ఘరానా మోసం”

**బ్యాంక్ అధికారులపై సిబిఐ ఎంక్వైరీ వేయ్యాలి.**

**ఫాస్ట్ కోర్ట్ ద్వారా నిందితులకు యావజీవ శిక్ష విధించాలి.**

**జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోర్ర చందు నాయక్**

**దేవరకొండ, ఏప్రిల్ 12,ప్రభాత వార్త :** దేవరకొండ పట్టణంలో ఎస్బిఐ బ్యాంకులో ఓ కాంట్రాక్టు ఉద్యోగి ఖాతాదారుల సొమ్ముతో ఊడయించాడు విదేశాలలో ఉంటు సుదీర్ఘకాలంగా లావాదేవీలు నడవని వారి అకౌంట్లను లక్ష్యంగా చేసుకొని అధికారుల కళ్ళు కప్పి పెద్ద మొత్తంలో డబ్బు డ్రా చేసి వాటితో పరారయ్యాడు.ఈ వ్యవహారంపై ఉన్నంత స్థాయి అధికారులు రహస్యంగా దర్యాప్తు చేపట్టి నష్టపోయిన సొమ్ము పై లెక్కలు తీస్తున్నారు.ప్రజలు ఎస్బిఐ బ్యాంకు పై ఎంతో నమ్మకంతో సొమ్మును దాచు కుంటారు అలాంటి బ్యాంకులో ఒక కాంట్రాక్ట్ ఉద్యోగి ఖాతాదారుల సొమ్మును కాజేయడం దీనిపై అనుమానంగా ఉంది అని బ్యాంక్ అధికారులే సపోర్ట్ చేసి ఉంటారని ఎందుకంటే ఒక సామాన్యుడు బ్యాంకుకి వెళితే డబ్బులు సేవ్ చేయడంలో కాకుండా డ్రా చేసే సమయంలో బ్యాంక్ అధికారులు డ్రా ఓచర్ పై వారి సంతకాలు వారి లావాదేవీలు ఫోన్ అలర్ట్ ఎన్నో విధాలుగా ఇబ్బందికి గురిచేస్తారు. అలాంటిది ఒక ఘరానా మోసగాడు అంత పెద్ద బ్యాంకులో డబ్బులు డ్రా చేసి వెళ్లిపోయాడు అంటే పూర్తిగా అధికారుల నిర్లక్ష్యంమే.అధికారులు చేతులు కలిపి ఉండవచ్చని అనుమాన్న అలాగే శుక్రవారం ఆ నిందితుడు పరారవడం శని ఆదివారం సెలవు ఉండడం పక్క ప్లాన్ తో చేశారని ప్రజలు వాపో తున్నారు. దీనికి సిబిఐ ఎంక్వైరీ జరగాలి ఫాస్ట్ కోడ్ ద్వారా బ్యాంక్ ఖాతాదారులకు న్యాయం జరగాలని లేనియెడల జనసేన పార్టీ వందల మంది నాయకులతో,బాధితుల కలిసి కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిరసన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. మరొకరు ఇలాంటివి చేయకుండా ఉండాలంటే పరారైన నిందితుడికి యావజీవ శిక్ష వేయాలని చందు నాయక్ ఒక ప్రకటనలో అన్నారు.




# ఇంటర్ ఫలితాల్లో గౌతమి విజయ ప్రభంజనం

**నల్లగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఈరోజు ప్రకటించిన తెలంగాణ ఇంటర్ ఫలితాలలో నల్లగొండ ప్రభం జనంలో గౌతమి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకే వన్నె తెచ్చారు.ఇంటర్ మొదటి సంవత్సరం యం.పి.సి విభాగంలో కె. సుదీక్షా 468, ఎ. హాసిని 468, బుర్రి కావేరి 468, జుహా నూరి న్ 467, నలహీదా తన్వీర్ 467, కె. హరిణి 467, ఎం. ప్రసన్న 467, రమ్య 467, ప్రవళిక 467, వర్ష 467, శివాని 467, యశ్వంత్ రెడ్డి 467,బైపీసీ విభాగంలో ఆర్. జ్యోతిక 438, రేష్మ దేవి 437, ప్రసన్న 437, ఎం. గాయత్రి 437, కె. హనీషా 437, పి. స్పందన 437.ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం.పి.సి లో జె. అనూష 992 పి. శ్రీ చరణ్ 992, తేజస్విని 991, అనుష్క 991, స్పందన 991, అర్జున్ 991, పవన్ కుమార్ రెడ్డి 991,ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో పి. ప్రణవిక 993, సమమా సీరెన్ 992, కె. సాత్విక 992, కె. దీక్షిత 992, ఎన్. నిఖిత 992, ఎన్. సతీశ్ కుమార్ 991 వంటి వరుస మార్కులతో గౌతమి విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. కళాశాల విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఎంతో క్రమశిక్షణతో సాధన చేయడం వలన మరియు ఆధ్యాపకుల శిక్షణ వలన అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఇంటర్ ఫలితాలు సాధించిన విద్యార్థులను, అత్యుత్తమ విద్యావిధానం గావించిన అధ్యాపకులను గౌతమి విద్యాసంస్థల ఛైర్మన్ కాసర్ల వెంకట్ రెడ్డి,చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘు పాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణ రెడ్డి లు అభినందించారు.







# ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రగతి కళాశాల విద్యార్థులు

**నల్లగొండ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



ఈరోజు ప్రకటించిన ఇంటర్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని"ప్రగతి జూనియర్ కళాశాల" విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను పి. చన్విత 994, ఎం. శ్రీవల్లి 994, ఎన్. శ్రీసాయి తులసి 993, ఎం. శృతి 993, ఎన్. దుర్గాభవాని 993, ఎన్. మనీదీప్ 993, రవిత్రనేని 993, కాంచన 993. ఇదే విధంగా ఇరవై ఆరు మంది విద్యార్థులు 991 మార్కులు, 30 మంది విద్యార్థులు 990 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో పి. శివాని 993, ఎం. అక్షిత 991 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను సిహెచ్. హరీష్ 468, ఎం. చరణ్ 468, ఆర్. శృతి 468, పి. శ్రీనిధి 468, జి. శ్రీచరణ్ 468, వి. గీతిక 468, ఎన్. కీర్తి 468, కె. శ్రీమేఘన 468, వి. స్నేహ 468, సిహెచ్. తేజశ్రీ 468, వి. భవాని 468 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. బైపీసీ విభాగంలో జి. సుదీప్తి 437, ఎం.డి. ధనీష్ హుస్సేన్ 436, జాహ్నవి 436, కె. మోక్ష 436, సిహెచ్. శ్రావణి 436, డి. ఓం ప్రకాష్ 435, పి. అక్షర 435, ఎ. అఖిల 435, ఎ. భవాని 435, ఎం. మనీదీప్ 434, కె. సిరి 434 మార్కులు సాధించారు.ఈ సంద ర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులందరినీ, కళాశాల ఛైర్మన్ చందా కృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎన్. శశిధర్ రావు, చందా శ్రీనివాస్, పైళ్ల రమేష్ రెడ్డి మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# పెండింగ్ ప్రాజెక్టులన్ని త్వరగా పూర్తి చేయాలి

**డిండి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త.** నిరంకుశ నిజాంను గద్దె దించడానికి సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 వేల గ్రామాలను విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది ఆ పోరాట స్ఫూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాటాల గడ్డగా బాసిల్లుతున్నది దేశంలో అనేక ప్రాంతాలలో దున్నేవాడికి భూమి కావాలని భూ సంస్కరణల కోసం వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐది అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు త్నూ బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం డిండి మండలంలోని ఎర్రగుంట పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు త్నూ బుచ్చిరెడ్డి పాల్గొని ఇంటింటికి తిరుగుతూ పార్టీ విరాళాల సేకరణలు చేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ నక్కలగండి సొరంగమార్గంకు పూర్తి బడ్జెట్ కేటాయించి డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ను మరియు సింగరాజుపల్లి, గొట్టుముక్కుల, శివన్న గూడెం ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు సాగు త్రాగు నీరు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మహమ్మద్ మైనొద్దీన్, సిపిఐ డిండి మండలం కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, ఏఐవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి యాసాని మధుసూదన్ రెడ్డి, సహాయ కార్యదర్శి కదారి శ్రీనయ్య, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్, మేళ్ళ లక్ష్మయ్య, మేళ్ళ నారాయ్య, జింకల అంజయ్య, సోమిడి వెంకటయ్య, యాసాని భాస్కర్ రెడ్డి, కదారి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.






# మైనార్టీ గురుకుల ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ప్రథమం

**నల్లగొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్ ఫలితాల్లో తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ నల్లగొండ జిల్లా అద్భుతమైన ఫలితాలు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని రీజనల్ కోఆర్డినేటర్ శ్రీకాంత్ గంద్ర తెలిపారు. జిల్లా ఇంటర్ మొదటి సంవత్సరం 95 శాతం ,రెండో సంవత్సరం 97 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలవడం గర్వంగా ఉందని అన్నారు. గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.



# రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన చిట్యాల విద్యార్థిని

**చిట్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో చిట్యాలకు చెందిన మహేశ్వరం పాండు కుమార్తె మహేశ్వరం బృంద ఇంటర్ ఎంపీసీ విభాగంలో మొదటి సంవత్సర ఫలితాలలో 470 మార్కులగాను 468 మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చి సత్తా చాటింది. బృంద హయత్‌నగర్‌లోని క్షేత్ర జూనియర్ కళాశాలలో చదువుతున్న ఆమె, పదవ తరగతిలో కూడా 10 జీపీఏ సాధించి ఇప్పటికే తన ప్రతిభను నిరూపించింది. కేవలం రెండు మార్కుల తేడాతో వంద శాతం మార్కులను కోల్పోయినా, అద్భుత ఫలితంతో అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్ననాటి నుంచే చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తూ వస్తున్న బృంద, క్రమశిక్షణతో కూడిన చదువు, నిరంతర సాధనతో ఈ విజయాన్ని సాధించినట్లు తెలిపింది. కళాశాల అధ్యాపకుల నాణ్యమైన బోధన, కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే ఈ ఘనతకు కారణమని ఆమె కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బృంద విజయంపై ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# ఊరుకు కీడు వచ్చిందంటూ వనవాసం



**కట్టంగూర్ ఏప్రిల్ 12, ప్రభాతవార్త,** కట్టంగూర్ గ్రామానికి పట్టిన పీడ విరగడ కావాలని, ఊరిపై ఉన్న కీడు తొలగిపోవాలని కోరుకుంటూ కట్టంగూరు గ్రామస్తులు సామూహికంగా "వనవాసం" నిర్వహించారు. అనాదిగా వస్తున్న ఆచారం ప్రకారం.. ఊరు ఊరంతా ఖాళీ చేసి అడవి ప్రాంతానికి తరలివెళ్లారు. గ్రామంలో అరిష్టాలు జరగకుండా, పాడి పంటలు బాగుండాలని గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయాన్నే ఇళ్లకు తాళాలు వేసి, వంట సామాగ్రితో సహా ఊరి శివారులోని తోటలు, ఖాళీ ప్రదేశాలకు చేరుకున్నారు. అక్కడ సామూహిక వంటలు చేసుకుని, రోజంతా వన భోజనాలతో గడిపారు. సాయంత్రం తిరిగి గ్రామానికి చేరుకోవడంతో వనవాస పర్వం ముగిసింది. ఈ వినూత్న ఆచారం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# కమనీయం రమణీయం రాములోరి కళ్యాణం

..పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కుంభం దంపతులు.

**వలిగొండ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**

వలిగొండ పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత రాముల వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా భక్తుల కనులకింపుగా నిర్వహించారు. స్వామి అమ్మవారి కళ్యాణానికి పట్టు వస్త్రాలను స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దంపతులు సమర్పించారు. ముత్యాల తలంబ్రాలను ఆలయ కమిటీ చైర్మన్ కుంభం విద్యాసాగర్ రెడ్డి దంపతులు అందజేశారు. స్థానిక సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి దంపతులు, ఎమ్మెల్యే తనయుడు కుంభం శ్రీరామ్ రెడ్డి దంపతులు కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ వేడుకల్లో భక్తులు వేలాదిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ నిర్వాహకులు భక్తులకు కనువిందు కోసం మహిళ కోలాట బృందాలతో ఆటపాటలు ఏర్పాటు చేశారు. కళ్యాణ అనంతరం భక్తులకు స్థానికుడు బొడిగె రాజు దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. రాత్రి యక్షగాన కళాకారులచే పట్టాభిరామిని భాగవతాన్ని నిర్వహించారు.



రథోత్సవం.. ఆదివారం సాయంత్రం స్వామివారి ఊరేగింపును పట్టణ పురవీధుల గుండా నిర్వహించగా పట్టణ ప్రజలు స్వామివారికి జలకడవలతో మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. స్వామి రథోత్సవంలో భక్తుల కనివిందు కోసం డీజే ఆటపాటలు, కోలాటాల బృందం చే నృత్యాలు, ఆకర్షణీయమైన లైటింగ్ లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన టైమ్స్ కళాశాల విద్యార్థులు

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో భువనగిరి పట్టణ కేంద్రంలోని టైమ్స్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470కి గానుసామియా మాఫిన్ 466, పి సంధ్య 465,కె రమ్యశ్రీ 461, బైపీసీలో 440కి గాను ఎం లక్ష్మి ్ర ప్రణవి 436,లహరి 435, అక్షర 434,సిఈ సిలో 500 కు గాను బి సాత్విక్ 487,జ్యోతి 485, వి పూజ శ్రీ 482, సాధించగా ద్వితీయ




సంవత్సరంఎంపీసీలో1000కి గాను వి లిఖిత 991, వి గీతిక 990,కే సాయిప్రియ 990, బి మనిదీప 986,బైపిసిలో 1000 కి గాను ముస్కాన్ ఆఫ్రిన్ 991,కౌసర్ 988, మాధురి 977, సీఈ సీలో 1000 కి గాను పి వందన శ్రీ 982,కె దీక్షి త 981,హర్షిత చౌదరి 980 సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు , తల్లిదండ్రులకు, అధ్యాపకులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# సాగర్ డ్యామ్‌ను సందర్శించిన కేంద్ర డ్యామ్ సేఫ్టీ భద్రతా బృందం

డ్యామ్ పటిష్టతపై అధికారులతో చైర్మన్ సమీక్ష

రెండు రోజుల పాటు కొనసాగనున్న డ్యామ్ సేఫ్టీ బృందం పర్యటన.

. రెండవ రోజు ప్రధాన డ్యామ్ గ్యాలరీలను పరిశీలించనున్న నిపుణులు





**నాగార్జు ప్రభాతవార్త సాగర్,ఏప్రిల్ 12**

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన నాగార్జున సాగర్ డ్యామ్ భద్రతను పర్యవేక్షి ంచేందుకు కేంద్ర డ్యామ్ సేఫ్టీ ఎక్స్‌పర్ట్ కమిటీ చైర్మన్ దేవేంద్ర కుమార్ శర్మ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం ఆదివారం ప్రాజెక్టును సందర్శిం చారు, ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు సూపర్డెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు పూల బొకే అందించి ఘన స్వాగతం పలికారు,పర్యటనలో భాగంగా సాయంత్రం చేరుకున్న ఈ బృందం,డ్యామ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు డ్యామ్ వద్ద సుమారు రెండున్నర గంటల పాటు గడిపిన ఈ నిపుణుల బృందం,ప్రాజెక్టు ప్రస్తుత స్థితిగతులు మరియు భద్రతా ప్రమాణాలపై నీటి పారుదల శాఖ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు డ్యామ్ పటిష్టతకు సంబంధించి పలు కీలక సూచనలు చేశారు.రెండు రోజుల పాటు సాగే ఈ పర్యవేక్షణలో భాగంగామొదటి రోజు ప్రధానంగా డ్యామ్ స్పిల్ వే ప్రాంతాన్ని సందర్శించి సాంకేతిక అంశాలను పరిశీలించీ నట్లు అధికారులు తెలిపారు,రెండవ రోజు పర్యటనలో భాగంగా సోమవారం ఈ బృందం డ్యామ్‌లోని కీలక విభాగాలను తనిఖీ చేయనుంది.ప్రధాన డ్యామ్ గ్యాలరీ లోతైన అంతర్గత భాగాలను పరిశీలించి పటిష్టతను అంచనా వెయ్యనురు,ఈ పర్యటనలో ఎస్.పి.ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జి.శ్రీనివాస రావు డ్యామ్ భద్రతా విభాగం సిబ్బంది మరియు నీటి పారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు

# వ్యక్తి గొంతు కోసి హత్యాయత్నం

**మిర్యాలగూడ: నాగార్జు ప్రభాతవాం**

వ్యక్తి గొంతు కోసి హత్యాయత్నం చేసిన సంఘటన ఆదివారం రాత్రి మిర్యాలగూడ మండలం పరిధిలోని వేంకటాద్రిపాలెం గ్రామ శివారులో జరిగింది. మిర్యాలగూడ రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... కేశవ నగర్ కాలనీకి చెందిన గంగవరపు శ్రీనివాస్ రావు సాల్వెంట్ మిల్లు లో అసిస్టెంట్ ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. కాగా తిప్పర్తి మండలం ఇండ్లూర్ గ్రామానికి చెందిన మధుసూధన్ రెడ్డి ఇదే మిల్లులో పని చేస్తున్నట్లు సమాచారం. కాగా ఆదివారం రాత్రి మధుసూదన్ రెడ్డి తన తో తెచ్చుకున్న కత్తితో శ్రీనివాస్ రావు పై ఒక్కసారిగా గొంతు కోసి హత్యయత్నం చేశాడు. ఈ దాడిలో శ్రీనివాసరావుకి తీవ్ర రక్తస్రావం జరిగి ఆపస్మారక స్థితిలో వెళ్లగా స్థానికులు గుర్తించి చికిత్స నిమిత్తం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హత్య యత్నానికి సంబందించిన వివరాలు తెలిసియాల్సి ఉంది. నిందితుడు మధు సుధన్ రెడ్డి పరారిలో ఉన్నట్లు పేర్కొన్న పోలీసులు బాధితుని భార్య పద్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు








## జైనపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బాల పోచయ్య



**బీబీనగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

మండలంలోని జైనపల్లి బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా దబ్బేటి బాల పోచయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలో ఆదివారం సోం శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ శాఖ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడుగా తంతరపల్లి పోశెట్టి గౌడ్, సల్ల మైసయ్య, ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా సభ్యుడు నక్కిర్తి హరిబాబు ముదిరాజ్, సంయుక్త కార్యదర్శి కడారి జగదీష్, కార్యదర్శి సభ్యులు ఎలిజెర్ల వెంకటేష్, సోం రాజు ముదిరాజ్, యువజన విభాగం అధ్యక్షుడు బత్తుల రాజు గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బాల పోచయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. అందరి సహకారంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్కిర్తి హేమలత గణేష్ ముదిరాజ్, ఉప సర్పంచ్ మురిగాడి చంద్రమోళి గౌడ్, మాజీ సర్పంచ్ మరిగాడి బాలమల్లేష్ గౌడ్, తంతరపల్లి అంజయ్యా గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నక్కిర్తి రమేష్ ముదిరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి తంతరపల్లి రమేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నక్కిర్తి హరిబాబు ముదిరాజ్, పబ్బుల బాలు, సోం గణేష్ ముదిరాజ్ జింక భాస్కర్ మాజీ ఉపాధ్యక్షుడు నక్కిర్తి హరీష్ ముదిరాజ్, కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి నక్కిర్తి కుమార్, దూడల సుధాకర్, ఎరుకలి గణేష్, శ్రీనివాస్, సురేష్, సహదేవ్, నరసింహ్మా, నర్సింగ్, బీరప్ప, బిక్షపతి, నవీన్, సుధాకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

**అడ్డగూడూరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త:**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) అడ్డగూడూరు విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొత్తం 58 మంది బాలికలు పరీక్షలకు హాజరై, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని నమోదు చేయడం విశేషం. ప్రథమ సంవత్సరంలో 42 మంది విద్యార్థినులలో 39 మంది ఉత్తీర్ణులై 93 శాతం ఫలితాన్ని సాధించారు.ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఆలకుంట్ల రాజేశ్వరి 969/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎల్లంల శ్రావణి 459/470 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో సిలివేరు రేవతి 939/1000 మార్కులు, ప్రథమ సంవత్సరంలో ఎం. వెన్నెల 411/440 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు

## ఇంటర్మీడియట్ ఫలితాలలో వైష్ణవి కళాశాల ప్రభంజనం

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో భువనగిరి పట్టణ కేంద్రంలో ని శ్రీ వైష్ణవి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 కి గాను ఇవాంజి ఎల్ 466, వి హర్షిత 463, ఎస్ అపూర్వ465, కే వైష్ణవి 463, బైపీసీలో440కి గాను వి తేజశ్రీ 436,డి కారుణ్య 436, శ్రీ వర్షిని 434, డి సాయి సహస్ర 432, సిహెచ్ మాలిక 430, సీఈసీలో500కి గాను సానియా ఫాతిమా488, కైరం కొండ అమూల్య 478, షేక్ అబ్దుల్ కలాం477, ఎం ఇ సి లో కె అక్షర 486, జి లహరి 471 మార్కులు సాధించి జిల్లాలో అత్యధిక ఉద్దేశి శాతం రావడంతో కళాశాల యాజమాన్యం విద్యార్థులకు , తల్లిదండ్రులకు,ఆధ్యాపకులకు ప్రతిజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**మాడుగులపల్లి, ఏప్రిల్ 12ప్రభాతవార్త**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని, అంబేద్కర్ భారత రాజ్యాంగ రూప శిల్పి, గొప్ప సంఘ సంస్కర్త, న్యాయవాది, వెనుక బడిన, దళిత వర్గాల హక్కుల కోసం పోరాడిన అయన స్వతంత్ర భారత దేశపు మొదటి న్యాయశాఖ మంత్రి గా పని చేశారని, అంటరాని తనం నిర్మూలన కోసం, సామాజిక సమానత్వం కోసం అహర్నిశలు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్. వారి సేవలకు భారత ప్రభుత్వం, 1990 లో " భారత రత్న " అందుకున్నారని, మండలంలోని ఇసుక భావి గూడెం లో,ఆదివారం ఘనంగా అంబేద్కర్ కమిటీ సభ్యులతో కలసి,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, నిమ్మల నవీన్ రెడ్డి, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, కార్యక్రమం లో, ఉప సర్పంచ్ వల్లపు దాసు సంధ్య చంద్ర శేఖర్, కమిటీ సభ్యులు,వక్తలు



అంబటి నాగయ్య, ఆంజనేయులు, కాశి మళ్ల నాగయ్య, గ్రామస్థులు తదితరులున్నారు

## ఆర్థిక ఇబ్బందులు ఆదిగమించి రాష్ట్ర స్థాయి ర్యాంక్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఆర్థిక ఇబ్బందులు ఆదిగమించి రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది పట్టణంలోని కే ఎల్ ఎన్ కళాశాల విద్యార్థిని నాగోజు సిరి. నిడమనూరు మండల కేంద్రానికి చెందిన సిరి తండ్రి రామలింగాచారి చిన్న తనంలోనే మృతి చెందాడు. తల్లి త్రిపురారం ఎంపీడీఓ కార్యాలయం ఉపాధి హామీ విభాగంలో ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తుంది. ఆర్థిక ఇబ్బందులతో పదోతరగతి వరకు బీసీ గురుకులంలో చదివిన సిరి 10 జీ పి ఏ సాదించగా కే ఎల్ ఎన్ కాలేజీలో ఇంటర్ చదువుకుంది.




బైపీసీ ఫస్ట్ ఇయర్లో 440 కి 434 మార్కులు రాగా ఆదివారం సెకండ్ ఇయర్ ఫలితాల్లో 531మార్క్ లతో మొత్తం 985 మార్క్ లతో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించింది. పేదరికంతో ఆర్థిక ఇబ్బందులున్నా కష్టపడి బిడ్డని చదివించానని, రాష్ట్ర స్థాయి ర్యాంక్ రావడం పట్ల తల్లి సంతోషం వ్యక్తం చేసింది

## ఉత్తమ ఫలితాలు సాధించిన కేజీబీవీ విద్యార్థులు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 12ప్రభాత వార్త**





తెలంగాణ వ్యాప్తంగా ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో, మండలంలోని కుక్కడం కస్తూర్బా గాంధీ భాలికల విద్యాలయం విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల ఏస్ ఓ వసంత కుమారి తెలిపారు. ఇంటర్ బైపీసీ ఇంగ్లిష్ మీడియం మొదటి సంవత్సరం విద్యార్థిని, జి ధనాంజలి 440 కి 434 మార్కులు సాధించగా. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని, వి కీర్తన 1000 మార్కులకు గాను 788 మార్కులు సాధించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ వారిని అభినందించారు. మొత్తంగా ఫస్ట్ ఇయర్ విద్యార్థులలో 90 శాతం, సెకండ్ ఇయర్ లో 89 శాతం రిజల్ట్స్ సాధించినట్లు తెలిపారు.

## పార్వతమ్మకు నివాళులర్పించిన చెరుకు సుధాకర్



**రామన్నపేట, ఏప్రిల్ 12ప్రభాతవార్త**

✓ టిఆర్ఎస్ తెలంగాణ ఉద్యమ నాయకులు కందుల నరసింహ తల్లి కందుల పార్వతమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు.తెలంగాణ ఉద్యమ నేత బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ చెరుకు సుధాకర్ కందుల పార్వతమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో కందుల నరసింహ, టి.ఆర్.ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, కందుల హనుమంతు, విజయ్, కందులసాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో శ్రీఅరోరా ప్రభంజనం

### ఎంపిసిలో రాష్ట్ర స్థాయి ర్యాక్ సాధించిన భవానిప్రతిభ చాటిన విద్యార్థులకు ప్రిన్సిపల్ అభినందనలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలల్లో పట్టణం లోని శ్రీ అరోరా జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో స్టేట్ ర్యాక్ సాధించిన పి.భవాని (463/970), బైపిసి విభాగంలో కె.శ్రావ్య (396/440), సిఈసీ విభాగంలో ఐ. శివసాయి, (427/500) ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో ఎస్.కె. జహ్రా తబస్సుమ్ (960/1000), బైపిసి విభాగంలో ఎండి. అఫ్రీన్ బేగం (904/1000), సీఈసీ విభాగంలో నక్షత (935/1000) టౌన్ ఫస్ట్, వీరాలతో పాటు అధిక మార్కులు సాధించిన మరో 45 మంది విద్యార్థులను ప్రినిపల్ పోరెడ్డి దుర్గారెడ్డి, కళాశాల డైరెక్టర్లు మట్టయ్య, వెంకటేశ్వర్లు, పరమేశ్, రాజశేఖర్, నర్సింహ తదితర అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినంధించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**బీబీనగర్, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

:రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ టోలిచౌకి కి చెందిన షకారి హుస్సేన్(23) ఆదివారం ఉదయం హైదరాబాదు నుండి తన సొంత నివాసం హనుమకొండకు బైక్ పై వెళుతుండగా బీబీనగర్ చేరుకోగానే వెనకనుంచి లారీ డ్రైవర్ అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ వెనుక నుండి ఢీకొట్టడంతో రోడ్డుపై పడి తలకి తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి తల్లి అజ్రా ఫాతిమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు




## కట్టా అనంతరెడ్డికి ఆత్మీయ సన్మానం



**మాడుగులపల్లి, ఏప్రిల్ 12ప్రభాతవార్త**

మండలంలోనిఇస్కబావిగూడెం గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం లో,వార్డు మెంబర్ కట్టా అనంతరెడ్డికి మర్యాదపూర్వకంగా శాలువాతో,సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా, టీడీపీ నాయకులు, గ్రామ వార్డు మెంబర్ కట్టా అనంత రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవితం అంతా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసమే పోరాడాడని, రాజ్యాంగం ద్వారా,, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా, విద్య ద్వారా, రిజర్వేషన్ ల ద్వారా, ఉద్యోగాలు సాధించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని మాట్లాడారు. ఈ సందర్భంగా వారికి, షేక్ మోలాలి,చిట్యాల సురేందర్, దర్శనం రాంబాబు, రవి, చిట్యాల సైదులు, శ్రవణ్, బొంగర్ల శ్రీను, పెరుమళ్ల భరత్, లతోపాటు అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించ్చారు

## ఇంటర్ ఫలితాల్లో కే ఎల్ ఎన్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి ర్యాంకులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



తెలంగాణ ఇంటర్ బోర్డు ఆదివారం వెల్లడించిన ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణం లోని కే ఎల్ ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించి సత్తా చాటారు. సెకండ్ ఇయర్ ఎంపీసీ లో డి. దీప్తి 994/1000, కే.మహతి 991/1000, బి. ప్రవీణ్ 989/1000 సెకండ్ ఇయర్ బైపీసీ లో కే .మేఘన 992/1000, ఎన్.సిరి 985/1000లు అత్యధిక మార్కులు సాధించారు. అదేవిదంగా ఫస్ట్ ఇయర్ బైపీసీ కేటగిరీలో బి .సిరి 438/440అయాన్ 436/440డి .భార్గవి 432/440జె .చందన 431/440బి. సాయి నాగేంద్ర 429/440 మార్కులు సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో టీ . హన్సిక రెడ్డి 466/470జి .శ్రావణి 466/470ఎన్ .జాహ్నవి 466/470కే .హిమ వర్షిణి 464/470, ఆర్ .శివమణి 461/470అశ్రఫ్ అలీ 461/470 మార్కులతో జిల్లా లోనే అత్యుత్తమ ఫలితాలతో అగ్రగామిగా నిలిచిందని కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్స్ టీ .నరేందర్ రెడ్డి, పీ ఎల్ ఎన్ రెడ్డి, టీ .హనుమంత రెడ్డి లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం,తల్లి దండ్రులు అభినందనలు తెలిపారు.

# నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలు శస్త్ర చికిత్సలు

**నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదల కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు నేరేడుచర్ల మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, లయన్స్ క్లబ్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మదులు అన్నారు, ఆదివారం లయన్స్ ఆధ్వర్యంలో పాత నేరేడుచర్ల లో ఉచిత కంటి పరీక్షా శిబిరం లో పాల్గొని మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని ఉచిత శిబిరాలను నిర్వహించనున్నట్లు ఈ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, సూర్యాపేట జమ్మిగడ్డ లయన్స్ క్లబ్ కంటి హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ చామంతి 130 మందికి కంటి స్క్రీనింగ్ చేసి 34 గురిని కంటి ఆపరేషన్ కు గుర్తించారు. లయన్ దొండపాటి అప్పిరెడ్డి సొంత ఖర్చు తో కంటి




అద్దాలు అందచేసారు. బట్టు మధు 150 మంది పేదలకు అల్పాహారం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి,.క్లబ్ కార్యదర్శిషేక్ యూసుఫ్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు సభ్యులు బాల వెంకటేశ్వర్, ములగుడ్ల వెంకటరెడ్డి, బిబాలు వార్డ్ కౌన్సిలర్ గుగులోతు రవీందర్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకం రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభు త్వం కుటీల యత్నాలు చేస్తున్నద ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఆరోపించా రు. ఆది వారం ఆయన హుజూర్ నగర్ లో వ్యవసాయ కార్మిక సం ఘం నాయకులతో కలిసి విలేఖరు లతో మాట్లాడుతూ ఈ పథకానికి పెట్టిన గాంధీ పేరు తొలగించి జాతి పితను అవమానించి వి బి జి రా మ్ జి గా మార్చి పేదలకు రైతుల కు తీరని అన్యాయం చేయాలని చూ స్తున్నారని అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని ఒక హక్కుగా కాకుం డా



స్కీమ్ గా మార్చే కుట్రను మూకు మ్మడి గా ఎదుర్కొంటామని, గ్రామీ ణ స్థాయి పనులు ప్రారంభించేం దుకు ఢిల్లీ ద్వారా అనుమతులు తీసుకోనేలా మార్చి స్థానిక రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి హక్కు లేకుండా ఈ ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేశారన్నారు. ఈ చట్టం లో కేంద్రం విధులు 90 రాష్ట్ర ప వాటా 10 శాతం గా ఉండేదని కానీ విబిజి రాంజీ పథకం గా మార్చిన తర్వాత కేంద్ర వాటా 60 రాష్ట్ర వాటా 40 చేసి ఆర్థిక భారం రాష్ట్ర ప్రభుత్వాలపై మోపి రాష్ట్రాని కి హక్కులే లేకుండా చేశారని ఆరో పించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ కుట్రను ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీలు, మేట్లు, ఫీల్డ్ అసి స్టెంట్లు పూర్తిగా అర్థం చేసుకొని పో రాడాలని కోరారు. ఈ పథకం విష యం లో న్యాయం కోసం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన వంతు పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షుడు జడ వెంకన్న, నాగేశ్వర రావు, పి భరత్ పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు

## జిల్లా ర్యాంకులు సాధించిన మైనార్టీ బాలికల పాఠశాల విద్యార్థినులు







**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణంలోని మైనారిటీ బాలికల కళాశాల విద్యార్థినులు ఇంటర్ మొదటి ద్వితీయ సంవత్సరం 2026 పరీక్షా ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి పట్టణం లో మొదటి స్థానం పొందారు. ప్రథమ సంవత్స రం ఫలితాలలో ఎం ఇ సి లో 500 మార్కులకు డి. నిరంజని 491 మార్కులతో జిల్లా స్థాయి లో మొదటి స్థానం సాధించింది. అలాగే యూ.కృప 409, అనిత 381 మార్కులు సాధించి ప్రతిభ చాటా రు. సీఈసీ లో ఎస్ కే.రేష్మ 448, యాస్మిన్ 447, జాస్మిన్ 434 మార్కులు సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీ ఈ సీ లో ఎస్ కే ఆఫ్రిన్ 1000 మార్కు లకు 944, సాజిద 921, ఎస్. శ్రీజ 862 మార్కులు సాధించగా ఇక ఎం ఇ సి లో ఆర్. పవిత్ర 822, ఎమ్. ఝాన్సీరాణి 795, ఎస్ కే.జాస్మిన్ 752 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఉత్తమ ఫలితాలు సాధిం చి న విద్యార్థినులను ప్రిన్సిపల్ రెహానా బేగం, ఉపాధ్యాయ బృందం అభినందించి శుభాకాంక్షలు తెలిపా రు. పట్టణం లోని ప్రభుత్వ జూని యర్ కళాశాల విద్యార్థిని ఈశ్వరి తేజ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కుల గాను 467 మార్కులు సాధించి జిల్లా ర్యాంకును పొందింది. అలాగే ద్వితీ య సంవత్సరం ఎంపీసీ వి ద్యార్థిని డి వనజ 1000 మార్కు లకు గాను 987 సాధించిందని కళాశాల ఉపా ధ్యాయ బృందం తెలిపారు.

# సెంట్రల్ యూనివర్సిటీలో అలరించిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం

**గరిడేపల్లి ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో నిర్వహించిన సుకాన్ 2026 వేడుకలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సూర్యా పేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ డప్పుల బృందంతో అలరించారు. ఇంత చక్కని అవకాశం కల్పించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డా,ఏనుగు నర్సింహా రెడ్డి కీ అందె భాస్కర్ లకు మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ డప్పు సతీష్ అమరవరపు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులూ , వీరబాబు, నాగమణి, రాణి, అపర్ణ, గంగ, రమణ, ధనమ్మ, లావణ్య, అనురాధ, సుజాత, భువన, సంధ్య, సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.




# ఇంటర్ ఫలితాల్లో స్పంధన విద్యార్థుల ప్రతిభ

**నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాలలో నేరేడుచర్ల స్పంధన కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభ చూపి ఉత్తమ మార్కులు సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ విభాగంలో జిల్లేపల్లి నిస్విత 962 / 1000, ఎంపీసీ విభాగంలో కొండ పార్థు 973 / 1000, పోలంపల్లి వైష్ణవి 968 / 1000 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ వెంకటరెడ్డి అద్యాపకులు ఆంజ నేయులు, నాగప్రసాద్, నగేష్, శ్రీధర్, సైదిరెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్ చారి, సింధు, సతీష్, గురుమూర్తి, లింగారెడ్డి అభినందించారు.










# ఎం డి ఆర్ పాఠశాల విద్యార్థులకు ఇన్స్పైర్ ఐఐటి అవార్డులు

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ పట్టణంలోని ఎండిఆర్ హైస్కూల్ విద్యార్థులు ఇన్స్పైర్ ఐఐటి ఎక్సలెన్స్ 2026 అవార్డులు పొందారు. గత మార్చి నెలలో నిర్వహించిన ఇన్ స్పైర్ ఐఐటి కాంపిటీటివ్ ఎగ్జామ్ లో ఎండీ ఆర్ స్కూల్ విద్యార్థులు పాల్గొనగా ఫలితాలను విడుదల చేయగా ఈ ఫలితాల్లో ఎండిఆర్ విద్యార్థులు మొదటి 5 ర్యాంకులు గెలుచుకోగా వరంగల్ లో ఆదివా రం బహుమతులు నిర్వాహకుల ద్వారా అందుకున్నారు. కార్యక్రమం లో ఎం డి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, ఏవో నర్సిరె డ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

**నేరేడుచర్ల ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

ఇంటర్మీడియట్ ఫలితాలలో నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ తెలిపారు. ఎంపీసీ రెండవ సంవత్సరం విద్యార్థి గుగులోతు సిద్దు 1000 మార్కులు గాను 974 మార్కులు సాధించి అగ్రగామిగా నిలిచాడు. మొదటి సంవత్సరం ఎంపీసీలో గంధం శ్రీజ 470 మార్కులకు గాను 440 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. బైపిసి రెండవ సంవత్సరం విద్యార్థిని పి లోహిత 1000 మార్కులకు గాను 846 మార్కులు సాధించింది. వృత్తి విద్య కోర్సుల లో ఒకేషనల్ ద్వితీయ సంవత్సరంలో 85.71 శాతం ఉత్తీర్ణత, ఒకేషనల్ మొదటి సంవత్సరంలో 61.5 శాతంతో జిల్లాలోని అగ్రగామిగా నిలిచారు. ఒకేషలు ఓ ఏ గ్రూపు మొదటి సంవత్సరం నవ్య 500 మార్కులకు గాను 465 మార్కులు, ఒకే గ్రూపు కు చెందిన ద్వితీయ సంవత్సరం విద్యార్థిని రేణుక 1000 మార్కులకు గాను 925 మార్కులు సాధించి జిల్లాలోని అగ్రగామిగా నిలిచారు. ఏసీపి గ్రూపులో మొదటి సంవత్సరం విద్యార్థి బి.డేవిడ్ 500 గాను 450 మార్కులు సాధించాడు, ఈటి రెండవ సంవత్సరం విద్యార్థి జీ ప్రవీణ్ 1000 మార్కుల గాను 917 మార్కులు సాధించాడు. ఏసిపి గ్రూపులో రెండవసంవత్సరం విద్యార్థిని ఎం వైష్ణవి 1000 మార్కులకు గాను 907 మార్పు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఏసీపి మొదటి సంవత్సరం విద్యార్థి మహేందర్ 500 మార్కులకు గాను 463 సాధించాడు బైపీసీలో లొడంగి హారిక 440 మార్కులు గాను 341 మార్కులు సాధించారు, ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించి అగ్రగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వెంకటరమణ డిఐఓ భాను నాయక్ కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు

# వైభవంగా సూర్య అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు ఏప్రిల్ 12 ప్రభాతవార్త** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభూ శంభులింగేశ్వరస్వామి శ్రీగోదాభూనీలసమేత శ్రీవెంకటేశ్వర స్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా శ్రీ సూర్యదేవునికి అర్చనలు, అభిషేకములు, ఆరాధనలు, సూర్యనమస్కారములు, గోమాతకు ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవా చార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు: ఎమ్మెల్యే బీర్ల

**ఆ లేరు, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):**

ఎంతో కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సూచించారు. ఆదివారం ఆలేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో, మందనపల్లి గ్రామంలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో, అలాగే గొలనుకొండ, కొల్లూరు గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు తమ పంటను నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి



అమ్మాలని, మధ్యవర్తుల మాటలు నమ్మి నష్టపోకూడదని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, కనీస మద్దతు ధరతో పాటు తక్షణ చెల్లింపులు అందించేలా చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులకు తెలియజేయాలని, సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజన బాలమణి భాస్కర్, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, ఎఫ్ పి ఓ డైరెక్టర్ వస్పరి స్వామి, సర్పంచ్ లు ఇందూరి యాదిరెడ్డి, జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, కంతి మధు, దుసరి మురళి, అరె ప్రశాంత్, గంధ మల్ల అశోక్, పర్రె రమేష్, కర్రే అజయ్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్, ఎండీ గౌస్, తహసీల్దార్ వి. ఆంజనేయులు, ఏ ఓ శ్రీనివాస్ గౌడ్, సి ఈ ఓ వెంకట్ రెడ్డి, సంజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వాగు దాటేదెలా... వరి కోత కోసేదెలా..?

**రాజాపేట ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాజాపేట మండలంలోని చల్లూరు, బేగంపేట రైతులకు వరి కోతల సమయంలో కొత్త గుబులు మొదలైంది. గంధమల చెరువు నుండి నీరు వదలడంతో బేగంపేట, చల్లూరు వాగు వెంట నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నది. వాగు అవతల సుమారు 200 మంది రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం వెళుతుంటారు. పశువులకు మేత వేయడానికి పాలు పితకడానికి 20 రోజులుగా ఇబ్బందులు పడుతున్నారు. వరి కోతల ప్రారంభం కావడంతో రైతులకు కోత కోయడానికి హార్వెస్టర్లు, దాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించుకోవడానికి చాలా ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. పొట్టి మరి డైవర్షన్ రోడ్డు పైపులు కొట్టుకుపోవడంతో రైతులు తమ ధాన్యాన్ని ఏ విధంగా మార్కెట్ యార్డ్ కు తీసుకువెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి ఎదురైందని వాపోతున్నారు. సంబంధిత అధికారులు వాగు వెంట వచ్చే నీటిని తాత్కాలికంగా 15 రోజులు నిలిపివేయగలరని కోరుతున్నారు. 20 రోజులైనా డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం



ప్రయాణికులు, రైతులు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిలోమీటర్ దారి కోసం 20 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బేగంపేట నర్సాపూర్ వాగు మీద, చల్లూరు రేణిగుంట వాగు మీద కల్వర్టులు నిర్మించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


## బట్రాజ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా దేవరాజు సంపత్ రాజు



**తుర్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

యాదాద్రి భువనగిరి జిల్లా బట్రాజు సంఘం జిల్లా అధ్యక్షునిగా రెండవసారి తుర్కపల్లి మండలం కొండాపురం గ్రామానికి చెందిన దేవరాజు సంపత్ రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశీలకులు దేవరాజు సత్యకర్ రాజు భాస్కరుని జగన్నా థ రాజుల ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా భాస్కరుని ఉదయ్రాజు జిల్లా మహిళ అధ్యక్షురాలుగా బిరుదు రాజు శైలజ, ప్రధాన కార్యదర్శిగా ప్రతి కంఠం పావని కోటేశ్వరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బట్రాజుల సంఘ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు

## స్వామివారిని దర్శించుకున్న ఉన్నతాధికారి శేషాద్రి



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 12 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసిం హస్వామి దేవస్థానం లో ఆదివారం ఉదయం ఐఏఎస్ అధికారి శేషాద్రి కుటుంబ సమేతంగా స్వామి అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు కులమాలతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద పండితులు ఘనంగా ఆశీర్వచనం చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్, ప్రధానార్చకులు కాండూర్ వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, శ్రీధరాచార్యులు, మాధవాచార్యులు, శ్రీ నాథ ఆచార్యులు, ఆలయ అధికారులు సురేందర్ రెడ్డి, సీతారామచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కురుమ సంఘం అధ్యక్షుడిగా చిన్నం యాదగిరి

**ఆలేరు, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**



ఆలేరు కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించగా, అధ్యక్షుడిగా చిన్నం యాదగిరి ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, మాజీ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలంపై విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆలేరు కురుమ సంఘం తరపున నూతనంగా ఎన్నికైన చిన్నం యాదగిరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా జూకంటి ఐలయ్య, పేరపు సిద్దులు, ప్రధాన కార్యదర్శిగా మైల వెంకటేష్; కోశాధికారిగా కొన్నె మల్లేష్; సహాయ కార్యదర్శులుగా ఇక్కిర్తి శ్రీనివాస్, జూకంటి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా పత్తి వెంకటేష్, జల్లి నర్సింహులు, మల్లెల శ్రీకాంత్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ. సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, కురుమ సంఘం నాయకులు చిమ్మి అబ్బసాయిలు, బల్దే రాములు, మంగ నర్సింహులు, బుడిగే సిద్దులు, ఎగ్గిడి యాదగిరి, జెట్టా సిద్దులు, ఎగ్గిడి బాలరాజు , అలాగే సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో సాయి మేఘనకు ఉత్తమ మార్కులు

**రాజాపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**




రఘునాథపురం గ్రామానికి చెందిన గొట్టిపాముల సాయి మేఘన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులు సాధించారు. ఆదివారం ఫలితాలు వెలువడిన తర్వాత సాయి మేఘన తల్లిదండ్రులు శ్రీలత శ్రీనివాసులు వివరాలు చెప్పారు. ఇంటర్ ఎంపీసి మొదటి సంవత్సరంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించారు. రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో మేధా కాలేజీ ప్రిన్సిపాల్ లక్ష్మి నిర్వాహకులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. రఘునాథపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన సాయి మేఘన గత ఏడాది జిల్లా స్థాయిలో ఎస్ఎస్సి పరీక్షల్లో 600 మార్కులకు 582 మార్కులు సాధించి జిల్లా ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సైకిల్ బహుకరించి అభినందించారు. మేధా చారిటబుల్ ట్రస్ట్ వారు సాయి మేఘన ను ఉచితంగా ఇంటర్ చదివించేందుకు దత్తత తీసుకున్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని, మేధా చారిటబుల్ ట్రస్ట్ గౌరవాన్ని నిలుపుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో 466 మార్కులు సాధించడంతో పలువురు ఆమెను అభినందించారు.




## జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను ఇవ్వాలి



**ఆలేరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

: జర్నలిస్టులందరికీ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను అందించాలని ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహ మ్మద్ కుర్షిద్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం ఆలేరులో జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చిన్న, పెద్ద పత్రికలు అని చూడకుండా, జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులను ప్రభుత్వం అందించేలా దృష్టి సారించాలని కోరారు. హెల్త్ కార్డులను అందింపజేసి, మెరుగైన వైద్య సేవలను కల్పించాలన్నారు. జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రతిష్టమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోరుటూరు ఉపేందర్, సీనియర్ జర్నలిస్టులు ఎర్ర జాన్సన్, తోట మల్లయ్య, కుళ్ళ సిద్దులు, గుండు మహేందర్, ఎ లగల కుమారస్వామి, దూడల సాగర్ వంగరి శివకుమార్, సిరిగిరి స్వామి సీస సాయిరాం, సందేన శంకర్ గుండు మధు, మంచన మల్లేశం బోడ నరేష్ ,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మహిళల సామూహిక పారాయణం

**రాజాపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాజపేట లోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శనివారం రాత్రి జై శ్రీమన్నారాయణ బృందం భక్తిశ్రద్ధలతో సామూహిక పారాయణం చేశారు. లలిత సహస్ర పారాయణం, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా సామూహికంగా పఠించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెంట రజిత, పుష్పలత, రంగ లక్ష్మి, చామకూర అరుణ, బెజుగం స్వప్న, నాల్ల పద్మ, బోగ లత, బీరు లక్ష్మి, రేపాక భాగ్యలక్ష్మి, ఉప్పల స్వప్న తదితరులు ఉన్నారు.

## బేగంపేటలో సిపిఐ ఇంటింటి కార్యక్రమం

**రాజాపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

రాజపేట మండలంలో బేగంపేట గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ పార్టీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం పాల్గొని ప్రసంగిస్తూ గంధ మల్ల చెరువు నుండి బేగంపేట రోడ్ డ్యాం వరకు రౌండ్ చెక్ డ్యామ్ లో నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు అట్లాగే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను రెండో విడత సాంక్షన్ చేయాలని అట్లాగే అర్హులైన వారికి పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ ఏఐటీయూసీ తాపీ మేస్త్రిరి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెల బాబు పేట వెంకటయ్య సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ మహరాజ్ విగ్రహ స్థాపన కోసం భూమి పూజ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 12, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట మండలం, వంగపల్లి లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ స్థాపన కోసం ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చత్రపతి శివాజీ ధైర్య సాహసాలకు ప్రతిక అని ఆమె కొని ఆడారు హిందూ సామ్రాజ్య నిర్మాత అని ఆమె అన్నారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే, గొంగిడి సునిత గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు..

## విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలు విద్యార్థులు అధైర్యపడవద్దు



**ఎస్ ఐ నాగారం ఏప్రిల్ 12 ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యార్థుల పరీక్ష ఫలితాలు విడుదల అయ్యాయి అని విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని ఎస్సై చిరంజీవి అన్నారు. ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పరీక్షల్లో తప్పిన విద్యార్థులు ఆధైర్య పడవద్దు అని పరీక్షలో ఒకసారి తప్పితే మరోసారి రాసుకునే అవకాశం ఉంటుందని జీవితం ఒకసారి కోల్పోతే మళ్ళీ తిరిగి రాదని అన్నారు. తొందరపడి విద్యార్థులు ఎటువంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ విద్యార్థులను అనుక్షణం గమనించాలని కోరారు. విద్యార్థులు ఆత్మస్థైర్యం తో తిరిగి సప్లమెంటరీ పరీక్షల్లో కష్టపడి చదివి ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.




# వజ్ర హోమ్స్ లో వారికి ఎలాంటి భూమి లేదు

**అధికార పార్టీ నాయకులు భూ దందాలు మానుకోవాలి.**
**వజ్ర హోమ్స్ లో అక్రమంగా 9000 గజాలను అక్రమించుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి.**
**.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య**

**".సూర్యాపేట, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త)**

:సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ఉన్న వజ్రా హోమ్స్ లో 2015 నుంచి 2018 వరకు అన్ని అనుమతులు తీసుకొని సక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని ప్రస్తుతం నల్ల ఉమా జ్యోతి రెడ్డి తప్పుడు దస్తావేజులు సృష్టించి అక్రమంగా అధికార పార్టీ నాయకులు వజ్రా హోమ్స్ లో స్థలాలను ఆక్రమించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం వజ్రా హోమ్స్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నన్ను ఉమా జ్యోతి రెడ్డికి వజ్రా హోమ్స్ లో ఎలాంటి భూమి లేదని, తప్పుడు దస్తావేజులు సృష్టించి వజ్రా హోం లో 9000 గజాలు తన భర్త చిత్తరంజన్ రెడ్డి పేరా ఉన్నట్లు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై గతంలో తాను చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం కోర్టు కేసులను క్లియర్ చేసి రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మించి తన వద్ద డబ్బులు తీసుకొని ప్రస్తుతం తప్పుడు పత్రాలతో భార్యాభర్తలు అధికార పార్టీ నాయకులతో అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు.ఈ విషయమై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదయిందని అనంతరం తప్పుడు దస్తావేజులు రద్దు చేసుకుంటామని మాట్లాడి తన నుంచి 20 లక్షలు తీసుకొని అమెరికాకు వెళ్ళిపోయినదని అన్నారు. ప్రస్తుతం ఆ తప్పుడు



దస్తావేజుల ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న అధికార పార్టీని కూడా మోసం చేయగా వారు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారని తెలిపారు. గత ఫిబ్రవరి మాసంలో అమెరికా నుండి హైదరాబాద్ కు వచ్చి అధికార పార్టీ నాయకుల అండదండలతో ఎలాంటి భూమి లేకున్నా తప్పుడు దస్తావేజుల ద్వారా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ విషయమై వజ్రా హోమ్స్ మేనేజింగ్ పార్ట్నర్స్ కు తెలియక వారు న్యాయ సలహా మేరకు వజ్రా హోమ్స్ లో నల్ల చిత్తరంజన్ రెడ్డి నల్ల ఉమా జ్యోతి రెడ్డిల ద్వారా ఎలాంటి విక్రయ లావాదేవీలు జరుపకూడదని బహిరంగ ప్రకటన కూడా విడుదల చేయడం జరిగిందనీ ఈ విషయాలు సూర్యాపేట సబ్ రిజిస్టర్ కార్యాలయం నోటీసు ద్వారా కూడా తెలియజేయడం జరిగిందన్నారు. నల్ల ఉమా జ్యోతి రెడ్డి నల్ల చింత రంజన్ రెడ్డి లపై పలుమార్లు చీటింగ్ కేసు అయినప్పటికీ మరల మోసం చేయాలని ఆలోచనతో వజ్రా హోమ్స్ లో ఉన్న ప్లాట్లను ఇండ్ల స్థలాలను ఆక్రమించుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారనీ వీరిపై విచారణ చేసి మరల ఇలాంటి మోసాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త):**

మండలంలోని రామన్నగూడెం, తిమ్మాపురం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం సర్పంచులు కర్నాటి వెంకన్న, బొడ్డు ఇందిర, పీఏసీఎస్ ఇంచార్జి బడేసాబ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరను పొందాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా రైతులకు నష్టం జరగకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓలు మేడబోయిన రామస్వామి, పూర



సత్యనారాయణ, సిబ్బంది మహేందర్, శ్రీకాంత్, శ్రీను, సైదులు, వెలుగూరి వెంకన్న, రైతులు కర్నాటి మురళి, ఎల్లంల అవిలయ్య, వజ్జె వెంకన్న, కిష్టయ్యతో పాటు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలి



**సూర్యాపేట, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త)**

:సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయములో గల శ్రీశ్రీశ్రీ ఉప్పలమ్మ తల్లి ఆశీస్సులు పట్టణ ప్రజల అందరికి ఎల్లప్పుడూ ఉంటాలని మున్సిపల్ ఛైర్మెన్ శ్రీమతి మొరిశెట్టి. నివేదిత లక్షాధి అన్నారు. కార్యాలయ ఆవరణలో గల అమ్మ వారి గుడి నందుజరిగిన పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి. ఎచ్. హన్మంతరెడ్డి, వైస్‌ఛైర్మెన్ యమ్. డి. షఫీ ఉల్లా, మాజీ కౌన్సిలర్ వి.దేవేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ ఉయ్యాల సోమయ్య, ఆర్. ఓ కళ్యాణి,జూనియర్ అసిస్టెంట్ లు యమ్. డి. గౌసుద్దిన్. ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉద్యమించాలి



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 12 (ప్రభాతవార్త)**

:అర్వపల్లి మండలంలోని జాజిరెడ్డిగూడెంలో నిర్వహించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్ట రక్షణకై ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపిస్తూ, పాత విధానంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు 200 రోజుల పని, రోజుకు రూ.600 కూలి, సమ్మర్ అలవెన్స్ అమలు చేయాలని కోరారు.అలాగే ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు కల్పించడంతో పాటు 50 ఏళ్ల పైబడిన కార్మికులకు రూ.7500 పింఛన్ ఇవ్వాలని, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పులుసు సత్యం, జిల్లా కమిటీ సభ్యుడు కడెం కుమార్, మండల నాయకులు శిగా శ్రీను, చిన్నబోయిన వీరయ్య, వెంకన్న, నాగరాజు, సోమయ్య, పద్మ, వెంకటమ్మ, ఉమా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులకు ఎంపికైన నాగార్జున విద్యార్థులు

**నూతనకల్.. ఏప్రిల్ 12 ప్రభాత వార్త.**



. ఇన్స్పైర్ ఐఐటి ఒలంపియాడ్ స్టేట్ ఎక్సెలెన్స్ అవార్డులకు మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై ఆదివారం హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో మంత్రి కొండ సురేఖ వరంగల్ వెస్ట్ జోన్ ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులు ప్రశంసా పత్రం అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో అవార్డులు ప్రశంస పత్రం రావడం ఆనందంగా ఉందని తెలిపారు భవిష్యత్తులో ఇంకా ఉత్తమ అవార్డులు పొందే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతామని తెలిపారు ఈ సందర్భంగా అవార్డులు పొందిన విద్యార్థులను శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## లైన్స్ క్లబ్ మండల అధ్యక్షుడిగా నాగం సుధీర్ రెడ్డి ఎన్నిక

**నూతనకల్.. ఏప్రిల్ 12 ప్రభాతవార్త...**



నూతనకల్ లైన్స్ క్లబ్ 2026 2027 లయని స్టిక్ మండల అధ్యక్షుడిగా నాగం సుధీర్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా బై రవీందర్ కోశాధికారిగా మేడిపల్లి శీనులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ క్లబ్ అధ్యక్షులు బందు కృష్ణయ్య ఆదివారం తెలిపారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతాలలో లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు చేరువయ్యే విధంగా నిర్వహించి ప్రజలకు అవసరమయ్యే సేవలను లైన్స్ క్లబ్ ద్వారా అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏలేటి నారాయణరెడ్డి షేక్ నాగుల్ మీరా షాబాద్ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

**నాగారం ఏప్రిల్ 12 ప్రభాత వార్త.**

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో గుగులోత్ నవీన్ 938 బైపీసీ సెకండియర్ మల్లెపాక శృతి 965 సీఈసీ గ్రూపులో మాతంగి సుచిత్ర 730 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో డి సాత్విక్ 462 బైపీసీ గ్రూపులో మద్దికుంట లక్షి త 440 సీఈసీ గ్రూపులో సాహిత్య 483 అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని వారందరికీ అభినందనలు తెలిపారు విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత విద్యలు చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.

## శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ

**అంగరంగ వైభవంగా స్వర్ణగిరిషుని దివ్య విమాన రథోత్సవం**

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని వేకువ జామునే స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఆలయం లో స్వామి అమ్మవార్లకు విశేష పూజలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 12 (ప్రభాత వార్త ):**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో శుక్రవారం సందర్భంగాస్వామి అమ్మవార్ల కు విశేష పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమానంగా అలంకరించిస్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్తరాలను నిర్వహించా రు అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. సాయంత్రం వేళ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యా లతో భాజభజంత్రీలతో ఊరేగిం చారు. స్వామి అమ్మవార్ల సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల ను ప్రధాన



ఆలయం నందు అధిష్టింపజేసి నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూర్ వెంకటచార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవాచార్యులు,అధికారులు సురేందర్ రెడ్డి, చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో కొనసాగిన భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 12 (ప్రభాతవార్త ):**


యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి దేవస్థానంలో ఆదివారం సెలవు దినం పురస్కరించుకొని భక్తుల రద్దీ కొనసా గింది. ఈ సందర్భంగా కొండపైన ఆలయ పరిసరాల లో భక్తుల రద్దీ కులా హలంగా కనిపించింది.ఎక్కడ చూసినా భక్తులే కనబడ్డారు. రద్దీకి తోడు ఎండ వేడిమి కి భక్తులు చాలా ఇబ్బం దులు పడ్డారు. కొండ కింద గల తులసి కాటేజీ విష్ణు పుష్కరిణి అన్నదానం కళ్యా ణకట్ట తదితర ప్రాంతాలలో భక్తులు అధిక సంఖ్యలో కనిపించారు.వసతి గదులు పూర్తిగా నిండిపోవ డంతో భక్తులు చెట్ల కింద సేన తీరారు. విష్ణు పుష్కరణిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి అమ్మవార్ల ను దర్శించు కున్నారు. ధర్మ దర్శనం శీఘ్రదర్శనం అతి శీఘ్ర దర్శనంలో క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు చాలా ఇబ్బందులు పడ్డారు భక్తుల రద్దీను దృష్టిలో ఉంచుకొని భక్తులు ఉదయాన్నే క్యలైన్ల లో నిలుచున్నారు.



హైదరాబాద్ సికింద్రాబాద్ మహబూబ్ నగర్, కరీంనగర్ వంటి సుదూర ప్రాంతాల నుంచి వచ్చి స్వామి అమ్మవాలను దర్శించుకున్నారు. స్వామి అమ్మవాలను దర్శించుకున్న అనంతరం భక్తులు సాయంత్రం వేళ నిర్వహించిన స్వామి అమ్మవార్ల సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.

## భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం లో ప్రతి ఆదివారం నిర్వహించే సాంస్క ృతిక కార్యక్రమాల్లో భాగంగా న హైదరాబాద్ కు చెందిన నిహారిక కళాక్షేత్రం బృందంచే చేయబడిన సాంస్క ృతిక కార్యక్రమాలు భక్తుల ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమాలలో కూచిపూడి నాట్యం భక్తుల ఎంతో ఆకట్టుకుంది అని పలువురు భక్తులు తెలిపారు.

## ఘాట్ రోడ్ లో తోటిలో తప్పిన ప్రమాదం

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 12 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ని ఘాట్ రోడ్డు రెండవ మలు పులు హైదరాబాద్ కు చెందిన భక్తులకు త్రుటిలో పెను ప్రమా దం తప్పింది. కారు బ్రేక్ కారు ముందు టైరు పేలిపోవడంతో కారు డ్రైవరు ఘాట్రోడ్ గోడకు బలంగా తాకడంతో పెను ప్రమాదం తప్పినట్టు అయింది. ప్రమాదం త ప్పినభక్తులను తృటిలో ఆసుపత్రికి తరలించి చికిత్స ను అందిస్తున్నారు

## సర్ కార్యక్రమం పై అవగాహన సమావేశం

**తుర్కపల్లి, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో సార్ కార్యక్రమం పై అవగాహన సమావేశాన్ని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాల వల్ల దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ పథకమును ప్రజలందరికీ చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు .ఈనెల 14వ తేదీన జరగబోయే భారత రాజ్యాంగ నిర్మాత మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని అన్నారు .అంబేద్కర్ ఆశయాలు, సమానత్వము, సామాజిక న్యాయము విద్య సమాజానికి మార్గదర్శకాలని వాటిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చాంద్ పాషా, మండల సీనియర్ నాయకులు జక్కుల వెంకటేశం ,పాముల రామచంద్రం గొర్ల రామచంద్రం, జిల్లా మోర్చా కార్యదర్శి మేకల పాండు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి బినారం కనకయ్య యూత్ అధ్యక్షుడు ప్రభాకర్, ఏసబోయిన నాగరాజు, బిక్షపతి, పాల్గొన్నారు

## హెల్మెట్ లేకుండా గ్రామంలోకి ప్రవేశం లేదు.

**.. రాజాపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

హెల్మెట్ లేకుండా మా గ్రామంలోకి ప్రవేశం లేదని మండలంలోని పుట్టగూడెం గ్రామ పాలకులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కచ్చితంగా పాటించాలని ఈ నిబంధన తీసుకు వచ్చారు. పుట్టగూడెం గ్రామ ప్రజలకు ముఖ్య ప్రకట నగ్రామంలోకి ప్రవేశించే ద్విచక్ర వాహన దారులందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. హెల్మెట్ లేకుండా గ్రామంలోకి ప్రవేశం నిషిద్ధం.మైనర్ బాలురు లేదా బాలికలు వాహనాలు నడిపితే, వారి తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకో బడతాయి.ఇట్లు గ్రామ పంచాయతీ పాలకమండలి, పుట్టగూడెం అని బ్యానర్ ఏర్పాటు చేయడంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారినది.







## 3కె, 5కె రన్ ను విజయవంతం చేయాలి

**ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు.**

**వలిగొండ ఏప్రిల్ 12 ప్రభాతవార్త**

:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఈనెల 14న వలిగొండ పట్టణంలోని పోలీస్ స్టేషన్ చౌరస్తా దగ్గర నుండి 3కే,5కే రన్ మండల ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు డాక్టర్ కట్ట శేఖర్, కొంపెల్లి మల్లేశం, డాక్టర్ దంతూరి నరసింహ, దుబ్బ కిషన్, డాక్టర్ వెంకటేష్, బర్ల బిక్షం లు మండల ప్రజలకు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రన్ కేవలం పరుగు పందెం కాదు,ఇది సమానత్వం కోసం ఒక అడుగు, సోదర భావం కోసం ఒక పిలుపు, ఆరోగ్యకరమైన సమాజం కోసం ఒక సందేశం అని అన్నారు. పరుగులో పాల్గొనే మండలంలోని అన్ని గ్రామాలకు, వలిగొండ పట్టణానికి చెందిన యువతీ, యువకులంతా ఉదయం 6 గంటలకు వలిగొండ పోలీస్ స్టేషన్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద హాజరు కాగలరు. ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పరుగు కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అంబేద్కర్ ఆశయాలు సాదిద్దాం అని అన్నారు

## తల్లి కూతుర్ల అదృశ్యం

**ఆన్ సైట్ లో కేసు నమోదు**

**రామన్నపేట, ఏప్రిల్ 12 ప్రభాతవార్త**



తల్లి, కూతుర్లు అదృశ్యమైన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై డి. నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లాకు చెందిన కుంచపు బాలరాజు గత ఎనిమిది సంవత్స రాల క్రితం మండల కేంద్రానికి వచ్చి మేస్త్రీ పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు. అతనికి రెండు సంవత్స రాల క్రితం స్థానికంగా ఉంటున్న (20) సంవత్స రాల రజనీతో వివాహం జరిగింది. వారికి ప్రస్తుతం సంవత్స రం వయసు గల కూతురు ఉంది. బాలరాజు రోజు మాదిరిగానే ఈనెల 11న ఉదయం మేస్త్రి పనికి వెళ్లి సాయంత్రం 5 గంటలకు ఇంటికి వచ్చి చూడగా భార్య రజిని, కూతురు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి, తెలిసిన వారిని వివరాలు అడిగినా ఆచూకీ తెలియరాలేదు.ఈ విషయం ఎస్సై డి నాగరాజుకు తెలియడంతో ఆయన ఆదేశానుసారం హెడ్ కానిస్టేబుల్ బి .కమలాకర్, రైటర్ స్వామీ నాయక్ ఫిర్యాదుదారుడైన బాలరాజు ఇంటికి వెళ్లి బాధితులను పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని వారి నుండి ఫిర్యాదు స్వీకరించి ఆన్ సైట్ ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆదివారం విలేకరులకు తెలిపారు

## ఇంటర్ ఫలితాల్లో రాణించిన గురుకుల విద్యార్థులు

**అడ్డగూడూరు, ఏప్రిల్ 12 (ప్రభాత వార్త):**

టీజీఎస్డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల, అడ్డగూడూరు 202526 విద్యాసంవత్స రానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. వివిధ విభాగాల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారు.ఇంటర్ ఎంపీసీ।లో 39 మంది విద్యార్థులు హాజరుకాగా, 31 మంది ఉత్తీర్ణులై 79.49 శాతం ఫలితాన్ని సాధించారు. ఈ విభాగంలో శివాని 470 మార్కులకుగాను అత్యధికంగా 452 మార్కులు సాధించింది. బైపిసి।లో 40 మంది విద్యార్థులు హాజరై, 39 మంది ఉత్తీర్ణులై 97.5 శాతం ఫలితాన్ని సాధించారు. ఇందులో గరిష్టంగా సింధుజ 423 మార్కులు (440లో) నమోదయ్యాయి. ఎంపీసీ॥లో 38 మంది హాజరై, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ఈ విభాగంలో అత్యధికంగా మానస 979 మార్కులు (1000లో) సాధించారు. ఇక బైపిసి ॥లో 37 మంది విద్యార్థులు హాజరై, అందరూ ఉత్తీర్ణులై 100 శాతం ఫలితాన్ని సాధించారు. ఈ విభాగంలో గరిష్టంగా కార్తిక 951 మార్కులు (1000లో) నమోదయ్యాయి.మండల స్థాయిలో కూడా విద్యార్థులు మెరిశారు

# చలివేంద్రాలకు సహకారం అందించాలి

**గరిడేపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**

గ్రామాలలో జనసంచారం ఉన్నచోట చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి అందరూ సహకరించాలని కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరు శ్రీనివాస్ కోరారు. మండలంలోని కల్మలచెరువు గ్రామంలో ఆదివారం స్థానిక కెనరా బ్యాంక్ సమీపంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో, శ్రీ తరుణి కారు డ్రైవింగ్ స్కూల్ సహకారంతో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ఏర్పాటు చేసే చలివేంద్రాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తా యన్నారు. జనసంచారం అధికంగా ఉన్నచోట, ప్రధాన కూడలి వద్ద చలి వేంద్రాలను స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల వేసవి తాపాన్ని కొంత మేరకు తగ్గించవచ్చున్నారు. గ్రామాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే స్వచ్ఛంద సంస్థలను, యువతను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని ఆయన కోరారు. రోజురోజుకు పెరుగుతున్న ఎండలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కూలి నాలి పని చేసుకునే వారు ఎండ వేడిమి తో పాటు ఉక్కపోతను భరించ లేకపోతున్నారని తెలిపారు. అటువంటి వారికి ఈ చలివేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి, కమిటీ అధ్యక్షులు బచ్చలకూరి



నాగయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ ఫౌండర్, అధ్యక్షులు బచ్చలకూరి నాగశేకర్, కమిటీ మహిళా అధ్యక్షురాలు అనంతు ప్రమీల, వార్డు సభ్యులు అమరవారపు నాగయ్య, కమిటీ వైస్ ప్రెసిడెంట్ బాలేన వెంకటకృష్ణ, పోతురాజుచిన్నచంద్రయ్య, కోశాధికారి కుక్కునూరు గోవర్ధన్, కలమలచెరువు గ్రామ అభివృద్ధి కమిటీ కార్యవర్గ సభ్యులు కొప్పునూరి మురళి, ఏఈఓ మీసాల వెంకటేష్, రవ్వ నరసయ్య, లావణ్య, ముత్తయ్య, మగత నాయక్, ఇమ్మడి కృష్ణారెడ్డి, మూలగుండ్ల వీరారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సైదులు, రాములు, శ్రీకాంత్, నాగేష్, లింగయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్12,ప్రభాతవార్త**




కౌలు రైతుల హక్కులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని తెలంగాణ రాష్ట్ర కౌలుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో ఆల్ ఇండియా కిసాన్ సభ 90 వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయం చేసే వారు కౌలు రైతులేనని ,కౌలు రైతులు వ్యవసాయం చేయకుంటే ఆహార భద్రత ముప్పు వాటిల్లుతుందని అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో కౌలు రైతులకు ఇస్తానన్న హామీ నేటికి నెరవేర్చలేదని విమర్శించారు. కౌలు రైతులకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంబాల శ్రీనివాస్, మామిడి నరసయ్య, జక్కుల రమేష్, చింతకాయల కనకయ్య, కారింగుల రామయ్య, కట్టబోయిన వీరయ్య, కారంగుల లింగయ్య, గంధసిరి లింగయ్య, కీర్తి సైదులు, కస్తాల వెంకటేశ్వర్లు, సోమగాని మట్టపల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో హుజూర్‌నగర్‌కు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 12, ప్రభాత వార్త :**





హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. పట్టణం కు చెందిన శీలం మెర్సీ పట్టణ పరిధి లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూ లే బీసీ గురుకుల కళాశాల లో బైపిసి గ్రూపు లో చదివి 1000 గా ను 988 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటింది. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఈసి గ్రూపు చదివిన షేక్ ఆర్పి యా తబస్సుమ్ 1000 కి గాను 962 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ప్రతిభ ప్రదర్శించింది. ఉత్త మ ఫలితాలను సాధించిన విద్యా ర్థినులను కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రు లు బంధువులు అభినందనలు తెలిపారు

# ఇంటర్ ఫలితాలలో స్ఫూర్తి కళాశాల విజయదుందుభి

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12**




ఇంటర్మీడియట్ ఫలితాలలో నార్కెట్పల్లి పట్టణానికి చెందిన స్ఫూర్తి కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఆదివారం వెలువడిన ఫలితాలను ప్రకటిస్తూ కళాశాల ప్రధాన ధ్యాపకులు సాగి శైలేంద్ర కుమార్ శర్మ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన చదువుతో మాత్రమే లక్ష్యాలను చేరుకోగలము అని మా విద్యార్థులు నిరూపించారన్నారు. ఈ సందర్భంగా ఫలితాలను విడుదల చేస్తూ ఇంటర్మీ డియట్ ఫలితాలను ఉద్దేశించి విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడంతోపాటు నూరు శాతం ఫలితాలు సాధించా రని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం విద్యార్థులు పెరిక మాలతి బైపిసి 430, చరణ్ తేజ ఎంపీసీ 421, ద్వితీయ సంవత్సరం పల్లవి ఎంపీసీ 976, రేణుక బైపిసి 941 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని ఈ సందర్భంగా ఆశీర్వదించారు.ఈ అభినందన సమావేశంలో యాజమాన్య బృందం కరస్పాండెంట్ ముద్దం నరసింహ గౌడ్, దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వంగాల శ్రీనివాస్ రెడ్డి, కొప్పు నాగరాజుగౌడ్, ముద్రబోయిన మల్లేష్, కావటి సత్తయ్య, తరాల శ్రీశైలం, అధ్యాపకులు బ్రహ్మాచారి, గణేశ్, రాజు, కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ చారి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రథమ,ద్వితీయ సంవత్సరపు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీరు వృధా అవ్వకుండా భగీరధ యత్నం

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**



వేసవికాలంలో గ్రామంలోని ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీటిని సరిపడా ఇచ్చేందుకు అన్నీ విధాలుగా కృషి చేస్తున్నట్లు సర్పంచ్ నందిగామ శ్రీను, ఉప సర్పంచ్ కాల్వ వీరేశ్వరావు లు తెలిపారు. గోపాలపురం గ్రామానికి వచ్చే భగీరథ తాగునీరు అర్ధరాత్రి సమయంలో ఓవర్ హెడ్ ట్యాంకులలోకి చేరి ఓవర్ ఫ్లో అయి నీరు వృదా అయి అందరికీ నీరు సరిపోయేది కాదని చెప్పారు . ఈ సమస్యకు పరిష్కారంగా ఓవర్ ఫ్లో అవుతున్న నీరు వృధా కాకుండా కొత్త పైపులైన్ ఏర్పాటు చేసి ఆ పైప్ లైన్ ల ద్వారా నీటిని గ్రామంలోని డెలివరీ పైపు కు అనుసంధానం చేసినట్లు చెప్పారు . తద్వారా ట్యాంకు నిండిన తర్వాత వృధాగా పోతున్న నీరు నల్ల కనెక్షన్ల కు వెళ్లే విధంగా ఏర్పాటు చేస్తున్నామని వారు తెలిపారు. కాగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు స్వాగతించి హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

# శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం బొంగోనిచెర్వు గ్రామంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ సభ్యులుగా సామిడి మోహన్ రెడ్డి, వెలిమినేటి వెంకటరెడ్డి, తీగల శ్రీధర్ రెడ్డి, సామిడి సాయికృష్ణారెడ్డిలతో పాటు కమిటీ సభ్యులుగా జమాండ్ల నరేందర్ రెడ్డి, సామిడి మహేందర్ రెడ్డి, సురుగురి కృష్ణారెడ్డి, కందాటి ఉమామహేశ్వర్ రెడ్డి, కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, సామ జంగారెడ్డి, సామ వెంకట్ రెడ్డి, సామ ప్రవీణ్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, భక్తులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, నాయకులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన మండల అధ్యక్షుడు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 12**



నార్కెట్పల్లి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ తన పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్లో కేటీఆర్ ను ఆయన క్యాంప్ ఆఫీస్ లో కాలిశారు. వెంకట్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కేటీఆర్ ఆయనను శాలు వాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూ తన పుట్టినరోజున కేటీఆర్ శుభాశీస్సులు పొందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని, నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆశీస్సులతో బి ఆర్ ఎస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, రాబోయే ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులకు, ప్రజాప్రతినిధులకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు.

# పేదింటి బిడ్డకు రాష్ట్ర స్థాయిలో ర్యాంక్

**పాలకీడు ఏప్రిల్, 22, ప్రభాతవార్త**



పాలకీడు మండలం ఏల్లా పురం గ్రామానికి చెందిన గుంటి వాణి ఆదివారం విడుదల అయిన ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో 975/1000 మార్కులు సాధించి సత్తా చాటింది. గుంటీపల్లి హుస్సేన్, కుమారి దంపతులకు నిరుపేద కుటుంబంలో జన్మించిన వాణి చిన్నతనం నుంచే ప్రతిభ చాటుతూ పదవ తరగతి బీసీ గురుకుల పాఠశాల లో చదివి మంచి మార్కులు సాధించి, ప్రస్తుతం ఇంటర్మీడియట్ గుడుగుంట్లపాలెం బీసీ గురుకుల పాఠశాల కళాశాలలో పూర్తిచేసి మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన వాణి ని ఉపాధ్యాయులు, గ్రామస్థులు గ్రామ పెద్దలు అభినందించారు.

# పథకాల నిర్మాణం వేగవంతం చేయాలి

**వానాకాలం2026 నాటికి పూర్తి గావించాలి**

**విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

జిల్లా లోని హుజూర్‌నగర్ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకాలు ఖరీఫ్ 2026 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలోనీ తన కార్యాలయంలో సూర్యాపేట జిల్లా నీటిపారుదల అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.హుజుర్నగర్, కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఎత్తిపోతల పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన పథకాల స్థితిగతులను పరిశీలించారు.53,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ లక్ష్యంతో రూ. 1,642 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించారు.అలాగే రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిపై కూడా వివరాలు తెలుసుకున్నారు.తన స్వస్థల నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌లో 2,041 ఎకరాలకు సాగునీరు అందించను బెట్టె తండా ఎత్తిపోతల పథకంతో పాటు3,200 ఎకరాలకు సాగునీరు అందించను నక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్ లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో3,500 ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టి ఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు.ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఇరిగేషన్ పథకం మరియు జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన పథకాల స్థితిగతులను పరిశీలించారు.53,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ



లక్ష్యంతో రూ. 1,642 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిని ప్రత్యేకంగా సమీక్షించారు.అలాగే రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిపై కూడా వివరాలు తెలుసుకున్నారు.తన స్వస్థల నియోజకవర్గమైన హుజూర్‌నగర్‌లో 2,041 ఎకరాలకు సాగునీరు అందించనున్నబెట్టె తండా ఎత్తిపోతల పథకంతో పాటు3,200 ఎకరాలకు సాగునీరు అందించనున్న నక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు.4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్నరెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్ లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో3,500 ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టి ఆర్9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగుతున్నట్లు తెలిపారు.ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్‌కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్‌ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్‌నగర్‌లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నట్లు తెలిపారు.ఈ భవనాల రూపకల్పన నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు ఆయన తెలిపారు.సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో ఈఎన్‌సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్‌డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నవ్విపోదురుగాక... నాకేంటి సిగ్గు

మహిళా
రుణాలు కాజేసిన వ్యక్తిపై చర్యలు శూన్యం
పుర కమిషనర్ పట్టించుకోని తీరు పట్ల మహిళల ఆగ్రహం
శ్రీనిధి రుణాల చెల్లింపు పై కాసిం పేట సంఘ బంధం గందరగోళం
అవినీతి వివికే కు ఆద్యం పోస్తుంది ఎవరు
మున్సిపల్ అధికారుల అండ దండ తోనే రుణాల చెల్లింపు లో మాయాజాలం
లక్షల కుంభకోణంపై న్యాయ పోరాటానికై సంఘ సభ్యులు సిద్ధం

సూర్యాపేట,

ఏప్రిల్12, ప్రభాతవార్త:

నవిపోదురుగా నాకేంటి సిగ్గు అన్న చందంగా... మున్సిపల్ అధికారుల తీరు కనబడుతుంది.. గత వారం రోజులుగా కాసింపేట శ్రీనిధి రుణాల చెల్లింపులో సుమారు 30 లక్షల పైగా కుంభకోణం జరిగిందని ఆరోపణలు గుప్పుమంటున్నా... దీనిపై పత్రికల్లో వర్త కథనాలు.. వెలుగు చూసినా.. సంబంధిత పేట మున్సిపల్ కమిషనర్ చెవిన పడక పోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది... కనీసం నిరుపేద మహిళల రుణాల చెల్లింపులో అవినీతికి పాల్పడ్డ విలేజ్ బుక్ కీపర్ ను కాపాడటమే సంబంధిత మున్సిపల్ అధికారుల తీరు ఉన్నట్లు వీరి వ్యవహార శైలి చూస్తే. ఇట్టే కనపడుతుంది...ప్రభుత్వం నిరుపేద మహిళలు ఆర్థికంగా వెనులుబాటు కల్పించేందుకు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చిన మహిళలకు తక్కువ వడ్డీతో రుణాలు.. మున్సిపల్ శాఖలో. పనిచేస్తున్న సంబంధిత చిరు ఉద్యోగులకు ఆర్థిక బాసటగా మారింది... రుణాలు కట్టిన మహిళా సభ్యుల పైసలను అవినీతి రూపంలో స్వాహా చేయడం దానికి సంబంధిత అధికారులు మౌనం వహించడం సంఘం బంధం మహిళా సభ్యుల ను ఆశ్చర్యానికి గురిచేస్తుంది... ఇక ఈ కమిషనర్ పట్టించుకోడు.. తమగోడు నేరుగా... జిల్లా పాలనాధికారికే వినిపిద్దామని రంగం సిద్ధం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది... వారం రోజులు దాటిన ఈ అవినీతిపై కనీసం వివరాలు చేసే నాధుడే కరువయ్యానంటే.. ఈ శాఖ అదనపు బాధ్యతను నిర్వర్తిస్తున్న మున్సిపల్ కమిషనర్.. ఎందుకో... ఏమో... తెలియదు గానీ... ఈ అవినీతిపై విచారణ చేపట్టకుండా గమ్మునుండటం... పలు అనుమానాలకు తావిస్తోంది... అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న.. వి బి కే .తన స్నేహితుల వద్ద... తలా పాపం తిలపిరిగాడు అన్న చందంగా.. పై అధికారులను కూడా.. వాటా అందించానని... స్నేహితుల వద్ద చెప్పడం.. దీనికి అధికారులు మౌనంగా ఉండటం.. ఈ అవినీతికి..మరింత బలాన్ని చేకూరుస్తుంది.. తనను ఎవరు విచారణ జరిపి నిలదీసి అడిగేవాడు లేడు లే... అనే ధీమాతో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి కనపడుతుండటం ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది... ప్రభుత్వం నిరుపేద మహిళల అవసరాలకు శ్రీనిధి రుణాల మంజూరు.. పక్కదారి పడుతున్న. సమంత శాఖ అధికారులకు... కనీసం సోయి లేదు.నిరుపేద మహిళలు నెల మొత్తం కష్టపడి ఒక పూట తిని మరో పూట ఆస్తులు ఉండి... పైసా పైసా కూడా పెట్టి... నెలకాగానే రుణాల రూపంలో తీసుకున్న సొమ్మును సకాలంలో కట్టాలని ఉద్దేశంతో రుణాలను ప్రతినెల చెల్లిస్తుంటే ఆ సొమ్మును. అవినీతిపరులు.. స్వాహా చేయడం రుణాల చెల్లింపు మహిళలు లబోదిబో మంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఇప్పటికైనా సూర్యపేట మున్సిపల్ పరిధిలోని కాసింపేట సంఘం బంధం సభ్యుల శ్రీనిధి రుణాల మంజూరు అలాగే చెల్లింపు లో జరిగిన అవినీతిని.. బట్టబయలు చేస్తారో... లేక యధా రాజా తథా ప్రజా.. అన్న చందంగా ప్రవర్తిస్తూ ఉండిపోతారా వేచి చూడాలి మరి... పాలనాధికారికి అవినీతి పై వినతి పత్రం అందజేస్తాం జిల్లా పాలనాధికారినీ కలిసి తమ శ్రీనిధి రుణాలలో అవినీతికి పాల్పడ్డ వ్యక్తిపై సమగ్ర విచారణ చేసి అవినీతి నిగ్గు తేల్చాలని సంఘం బంధం సభ్యులు సోమవారం కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసి తమ గోడును వినిపించేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది.

## శ్రవణా నక్షత్రం పురస్కరించుకొని స్వర్ణగిరిలో గిరి ప్రదక్షిణ

**అంగరంగ వైభవంగా స్వర్ణగిరిషుని దివ్య విమాన రథోత్సవం**

భువనగిరి రూరల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త



యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో ఆదివారం శ్రవణా నక్షత్రం వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రాన్ని పురస్కరించుకొని వేకువ జామునే స్వర్ణగిరి క్షేత్రంలోని స్వామివారి పాదాల వద్ద ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ,చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణల ఆదేశాల మేరకు గిరి ప్రదక్షణను విచ్చేసిన భక్తులకు భక్తులకు గిరి ప్రదక్షణ విశిష్టతను తెలియజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 250 మంది భక్తులు పాల్గొని స్వామివారి గోవింద నామాలను స్మరిస్తూ గిరి ప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోని దివ్యాను భూతిని పొందారు. సాయంత్రం స్వామి వారి దివ్య విమాన రథోత్సవానికి ఆలయ ఈవో అమర్నాథ్ , ఆలయ సిపిఆర్ఓ సాయిబాబా , సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆనంద పరవశులయ్యారు

## ఇంటర్ ఫలితాలు విడుదల

**యాదాద్రిలో మిశ్రమ ఫలితాలు**

యాదాద్రి భువనగిరి ,బ్యూరో ప్రభాతవార్త

:జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు విడుదల కాగా, జిల్లా స్థాయిలో మిశ్రమ ఫలితాలు నమోదయ్యాయి. ఆదివారం ఉదయం 11 గంటలకు ఇంటర్ బోర్డు ఫలితాలను ప్రకటించగా, విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉత్కంఠ నెలకొంది.జిల్లాలో ద్వితీయ సంవత్సరం జనరల్ విభాగంలో మొత్తం 4457 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, అందులో 3253 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 72.99గా నమోదైంది. బాలికలు మరోసారి ఆధిక్యం చాటుతూ, బాలుర కంటే మెరుగైన ఫలితాలు సాధించారు.వోకేషనల్ విభాగంలో 1324 మంది హాజరుకాగా, 915 మంది పాస్ అయ్యారు. ఈ విభాగంలో ఉత్తీర్ణత శాతం 69.11గా నమోదైంది.మొదటి సంవత్సరం ఫలితాల్లో 5178 మంది పరీక్షలకు హాజరై, 3124 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ విభాగంలో మొత్తం ఉత్తీర్ణత శాతం 60.33గా ఉండటం గమనార్హం. వోకేషనల్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 1373 మంది హాజరై 681 మంది పాస్ కాగా, ఉత్తీర్ణత శాతం 49.60గా నమోదైంది.జిల్లా వ్యాప్తంగా బాలికలు అన్ని విభాగాల్లోనూ మెరుగైన ప్రతిభ కనబర్చగా, కొన్నిచోట్ల ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పరీక్షల నిర్వహణ, ఫలితాల ప్రకటనలో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించినట్లు అధికారులు తెలిపారు.ఫలితాల నేపథ్యంలో విజయవంతమైన విద్యార్థులకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతుండగా, తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులు నిరుత్సాహపడకుండా తదుపరి అవకాశాలను వినియోగించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు

### గతంలో సాధించిన ఫలితాలు ఇలా

..201415 విద్యాసంవత్సరంలో 5,914 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 2,832 మంది మాత్రమే ఉత్తీర్ణులై 47.8 శాతం నమోదైంది. తరువాతి రెండేళ్లలో ఫలితాలు క్రమంగా మెరుగుపడి 2016 17లో 56 శాతానికి చేరాయి. 201718లో 61 శాతంతో గణనీయమైన పురోగతి కనిపించింది.అయితే 201819లో మళ్లీ ఉత్తీర్ణత శాతం 54కి పడిపోయింది. 201920, 202021 సంవత్సరాల్లో కరోనా ప్రభావంతో పరీక్షా విధానంలో మార్పులు చోటుచేసుకోవడంతో 100 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఇది సాధారణ పరిస్థితులతో పోలిస్తే అసాధారణంగా నిలిచింది.కరోనా అనంతరం సాధారణ పరీక్షా విధానం పునరుద్ధరించడంతో 202122లో ఉత్తీర్ణత శాతం 60.22గా నమోదైంది. 202223లో ఇది 57 శాతానికి తగ్గగా, 202324లో మరింత తగ్గి 54.50 శాతంగా నిలిచింది.అయితే 202425లో పరిస్థితి మెరుగుపడింది. మొత్తం 11,738 మంది విద్యార్థుల్లో 7,390 మంది ఉత్తీర్ణులై 62.96 శాతం నమోదు కావడం ద్వారా ఇటీవల కాలంలో అత్యుత్తమ ఫలితంగా నిలిచింది.